అన్నివర్గాలకు బీమా పథకాల చేరువే లక్ష్యం

రాజమహేంద్రవరం కలెక్టరేట్: కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా అన్నివర్గాల ప్రజలకు వాటిని అందించేందుకు గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన(పీఎంఎస్‌బీవై), ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా(పీఎంజేజేవై) పథకాలపై చాలామంది అవగాహనలేక వీటిలో చేరలేదు. అవగాహన కల్పించి ఈ పథకాల్లో చేర్పించేలా గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది జనవరి 15 వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. దీనికి సంబంధించిన ప్రచార గోడపత్రికలను మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డి.వి.ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ ఎన్.వి.ఎస్.మూర్తి, ఇన్‌ఛార్జి డీపీవో ఎం.నాగాలత పాల్గొన్నారు.



ప్రచార గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

డీఎస్సీ శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): డీఎస్సీకి సిద్ధమవుతున్న జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అందించే ఉచిత శిక్షణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఈ నెల 25 వరకు పొడిగించినట్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి పి.సందీప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు టెట్‌లో ఉత్తీర్ణులై ఉంటే వారికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించి ఆ టెస్టులో 85 శాతం, టెట్‌లో పొందిన మార్కుల్లో 15 శాతం వెయిటేజీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికకు ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్టును నవంబరు 3న నిర్వహించనున్నట్లు తెలిపారు.

తూర్పు తీరాన.. వీచేనా ఐటీ వీచిక

■ కీలక రంగానికి అనువైన వనరులు పుష్కలం ■ కూటమి ప్రభుత్వ నిర్ణయంతో కొత్త ఆశలు

■ గతం: గత ఐదేళ్లు సాఫ్ట్‌వేర్‌కు వైకాపా వైరస్ పట్టుకుంది. కీలక ఐటీ రంగానికి ప్రోత్సాహం కరవు. కనీస రోడ్లు, వీధి దీపాలు ఇతర సదుపాయాలు కల్పించలేని పరిస్థితుల్లో చాలా సంస్థలు మూతపడ్డాయి.

■ ప్రస్తుతం: రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో ఐటీ రంగంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రెండు లక్షల మందికి ఉపాధి కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. 2024- 29 ముసాయిదా ఐటీ విధానం సిద్ధం చేసింది.

ఈనాడు, కాకినాడ

కాకినాడ, రాజమహేంద్రవరం.. ఈ రెండు నగరాలు ఐటీ రంగానికి కీలకం.. 5వేలకు పైగా ఐటీ నిపుణులు ఉన్నారు. విశాఖలో హుద్‌హుద్‌తో వ్యవస్థలు స్తంభించిపోతే.. ఈ రెండు చోట్లనుంచే కార్యకలాపాలు సాగాయి. వైకాపా ప్రభుత్వం వచ్చాక పూర్తిగా నీరుగార్చింది. కూటమి ప్రభుత్వంతో ఆశలు చిగురించాయి. తూర్పు తీరాన అంకురాలు, ఆవిష్కరణలకు అడుగులు పడతాయని, సాఫ్ట్‌వేర్ రంగానికి ఊతం దక్కుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



కాకినాడ గ్రామీణం ఆటోనగర్‌లోని ఐటీ సెజ్‌లో అంకుర కేంద్రం

రాష్ట్రంలో నాలుగు ఐటీ చాప్టర్లు ఉంటే.. అందులో ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఐటీఏఏపీ) గోదావరి చాప్టర్ ఒకటి.. దీని పరిధిలో ఐటీ, ఐటీ ఆధారిత పరిశ్రమలు ఉభయ గోదావరి జిల్లాలో 55 వరకు ఉంటే.. 10వేల మంది పనిచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, మొబైల్ అప్లికేషన్, ఏఐ, డేటా, ఫిన్‌టెక్ బ్లాక్ ప్రొడక్ట్స్, బిజినెస్ ప్రాసెస్, గ్లోబల్ పొజిషనింగ్, మ్యాపింగ్ సాఫ్ట్‌వేర్, డేటా సర్వీసెస్ కార్యకలాపాలు సాగిస్తున్నాయి.

■ కాకినాడ కలెక్టరేట్‌లో గోదావరి ఐటీ కేంద్రం 'సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా' అంకుర సంస్థలకు ఊతమిచ్చే వేదిక ఉంది. సర్పవరం ఆటోనగర్‌లోని ఐటీ సెజ్‌లో ఇంక్యుబేషన్ సెంటర్ ఉంది. క్రిపై సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్, అవిని యన్ ఇండియా, సైయింట్, అద్వరా ఇండియా, ప్రైమ్ సాఫ్ట్ ఇండియా, నైరోస్ టెక్నాలజీస్, ఐప్రో గ్లోబల్ సర్వీసెస్, వినూత్న ఐటీ సర్వీసెస్, సన్‌రైజ్ సొల్యూషన్స్ ఉన్నాయి.

ఊతమిస్తే కొత్త ఊపు..

ఉమ్మడి జిల్లాలో ఐటీ కారిడార్ కార్యరూపం దాల్చాలి. ఆటోనగర్‌లోని ఐటీ సెజ్‌లో ఇంక్యుబేషన్ సెంటర్‌కు వైభవం తేవాలి. స్టార్టప్స్, ఇంక్యుబేటర్లను ప్రోత్సహించాలి. ఐటీ పరిశ్రమలకు అనువైన భూములు ఇవ్వడం, ప్రస్తుతం ఉన్న ప్రాంగణాల చుట్టూ వసతులు తేవాలి. ఐటీ పార్కులు, కోవర్కింగ్ స్పేస్‌ల అభివృద్ధికి రాయితీలు, పన్ను ప్రయోజనాలు కల్పిస్తే ఉపయుక్తం.

కాకినాడ ఐటీ సెజ్ నుంచి సర్పవరం వరకు రహదారి అధ్వానం. రతన్ టవర్స్‌కు వెళ్లే మార్గంలో వీధి దీపాలు, సదుపాయాలు లేవు.. రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి కాకినాడ కలిపే ఏడీబీ రోడ్డు మెరుగుపరచాల్సి ఉంది.

అవకాశాలెన్నో..

రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకి రోజువారీ విమానయాన సౌకర్యం ఉంది. కోల్‌కతా నుంచి చెన్నై వరకు ప్రధాన రైల్వే లైను హైదరాబాద్, ఇతర నగరాలను కలుపుతూ ఉంది. పోర్టులు, పరిశ్రమలతో వ్యాపార, వాణిజ్య రంగంలో ఇప్పటికే అభివృద్ధి చెందింది.

■ జేఎన్‌టీయూకే, నన్నయ విశ్వవిద్యాలయంతోపాటు.. ప్రధాన విద్యాసంస్థలు, కళాశాలల నుంచి ఏటా 15వేల మందికి పైగా సాంకేతిక విద్య పూర్తిచేస్తున్నారు. స్థానిక ఐటీ పరిశ్రమల్లో వీరి ప్రతిభకూ చోటిస్తే ఆవిష్కరణలకు ఊతమిచ్చినట్లే. కోర్ ఐటీ సేవలు, గ్రామీణ ఐటీ, ఏఐ, డ్రోన్ టెక్నాలజీ, అగ్రిటెక్, పరిశ్రమల అభివృద్ధికి, ప్రగతికి ఆస్కారం ఉంది.

అనువైన ప్రాంతమిది..



రాష్ట్రంలో బలమైన ఐటీ కేంద్రంగా మారడానికి అనువైన ప్రాంతం ఇది. ఉద్యోగావకాశాలతో పాటు ఆర్థికంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది. గోదావరి చాప్టర్ పరిధిలో పరిశ్రమల సమస్యలను విశాఖలో జరిగిన ఇంటరాక్షన్ సమావేశంలో మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లాం.

\- కొవ్వూరి కృష్ణారెడ్డి, పూర్వ ఛైర్మన్, ఐటీఏఏపీ గోదావరి చాప్టర్/ సీఈవో, క్రిపై సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్

జ్ఞానమూర్తి.. విశ్వకీర్తి



స్వామివారికి అభిషేక క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

వీణాపాణిగా మలయప్ప స్వామి దర్శనం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజైన మంగళవారం వీణాపాణిగా, చదువుల తల్లి సరస్వతీ అవతారంలో స్వామి దర్శనమిచ్చారు. మలయప్పస్వామి వీణ ధరించి హంస వాహనరూఢుడై వివేకాన్ని భక్తులకు బోధిస్తున్నట్లు కనిపించారు. గోవింద నామస్మరణ నడుమ దేవదేవుడు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ జ్ఞానమూర్తిగా ప్రకాశించారు. తొలుత విష్వక్సేన పూజ, పంచామృత మండపారాధన, స్నపనం, అష్టదళ పాద పద్మారాధన కార్యక్రమాలను పండితులు ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల నేతృత్వంలో వేదపండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

బ్రహ్మోత్సవంలో నేడు: బుధవారం అష్టోత్తర శతకలశాభిషేకం, కోదండరామ అలంకరణలో హనుమత్ వాహన సేవ ఉంటాయి.



శ్రీవారికి అష్టదళ పాదపద్మారాధన



ఆకట్టుకున్న శక్తి వేషధారణలు

మనలేక మరణ శాసనం

■ అంబాజీపేటలో వస్త్ర వ్యాపారి దంపతుల ఆత్మహత్య

■ పదకొండేళ్ల క్రితం కుమారుడి కుటుంబం సైతం బలవన్మరణం

అంబాజీపేట, న్యూస్‌టుడే

ఆర్థిక కష్టాలు, అనారోగ్యం ఆ దంపతులను తీవ్ర మనోవేదనకు గురిచేశాయి. జీవితాంతం ఒకే మాట, బాటగా నడిచినవారు ఇక ఈ ప్రపంచంలో మనలేమంటూ శాశ్వత వీడ్కోలు పలికి అయినవారికి తీరని శోకం మిగిల్చారు. అంబాజీపేటలో మంగళవారం చోటుచేసుకున్న వస్త్ర వ్యాపారి దంపతుల విషాదాంతమిది. సరిగ్గా పదకొండేళ్ల క్రితం వారి కుమారుడు, కోడలు, ఇద్దరు మనుమలు సైతం విష రసాయనం తాగి బలవన్మరణం చెందారు. ఒకే కుటుంబంలో ఆరుగురు ఇలా తనువు చాలించడం కలచివేసింది.

అంబాజీపేట పెద్దవీధికి చెందిన వ్యాపారి పాబోలు రామసుబ్రహ్మణ్యం అలియాస్ రాంబాబు (60), ఆయన భార్య నాగమణి(57) మంగళవారం తెల్లవారుజామున తమ ఇంటిలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. పైఅంతస్తు పడకగదిలో రామసుబ్రహ్మణ్యం భార్య విగతజీవిగా పడి ఉన్నారు. రాంబాబు కింది అంతస్తులోని ద్వారానికి ఉన్న ఇనుప గ్రిల్స్‌కు వస్త్రంతో ఉరేసుకొన్నారు.



రామసుబ్రహ్మణ్యం, నాగమణి దంపతులు (పాత చిత్రాలు)

ఎవరూలేని సమయంలో..

రాంబాబు దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సంతానం. కుమారుడు వెంకట్‌కిరణ్ 2013లో భార్య లక్ష్మీశ్వేత, కుమార్తె శ్రావణి, 9 నెలల వయసున్న కుమారుడితో సహా రాజమహేంద్రవరంలోని ఓ హోటల్‌లో విష రసాయనం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పెద్ద కుమార్తె అమలాపురంలో ఉండగా.. చిన్నకుమార్తె వంకాల సునీత తన బిడ్డ మానసతో కలిసి తల్లిదండ్రుల వద్దే ఉంటున్నారు. రెండు రోజుల క్రితం సునీత విశాఖలో బంధువుల వివాహానికి వెళ్లారు. మంగళవారం తల్లిదండ్రులకు అల్పాహారం తీసుకెళ్లమని స్థానిక యువతికి సునీత ఫోన్‌లో చెప్పారు. ఆమె వెళ్లగా సంఘటన బయటపడింది.



రామసుబ్రహ్మణ్యం మృతదేహాన్ని పరిశీలిస్తున్న నగరం ఎస్సై చైతన్యకుమార్

నాటినుంచి మనోవేదన

రాంబాబు అంబాజీపేట మహిళల ఆసుపత్రి రోడ్డులోను, అయినవిల్లి మండలం సిరిపల్లి వద్ద సుబ్రహ్మణ్యేశ్వర ఆగ్రో ప్రొడక్ట్స్ పేరుతో కొబ్బరినూనె, పామాయిల్ వ్యాపారాలు నిర్వహించేవారు. కముజువారిలంక వద్ద నర్సరీ ఉండేది. నష్టాలు రావడంతో వాటన్నింటిని విక్రయించేశారు. ఏడేళ్ల నుంచి ఇంటివద్దే ఆదిత్య గార్మెంట్స్ పేరుతో వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించారు. ఇందులోనూ ఆర్థిక ఇబ్బందులు చవిచూశారు. దీనికితోడు పదకొండేళ్ల క్రితం కుమారుడి కుటుంబమంతా బలవన్మరణం చెందడంతో మనోవేదనకు గురయ్యారు. ఎన్ని మందులు వాడినా ఆరోగ్యం కుదుట పడకపోవటంతో రాంబాబు దంపతులు ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు బంధువులు, పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సంఘటనా స్థలాన్ని నగరం ఎస్సై ఎ.చైతన్యకుమార్ పరిశీలించారు. అంబాజీపేట ఏఎస్సై వై.సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మాచవరంలో అంత్యక్రియలు నిర్వహించారు. 'నేను మానసిక, ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులతో మనోవేదన చెందుతున్నాను. ఇప్పటివరకు మా దంపతులకు కుమార్తె సునీత, మనుమరాలు చాలాసేవ చేశారు. నా తమ్ముళ్లు కృష్ణ, శ్రీనులు నా కుమార్తెలను కన్నబిడ్డల్లా చూడాలి' అంటూ రాంబాబు రాసిన ఆత్మహత్య లేఖ ఇంటిలో లభించింది.

మద్యం కుంభకోణంపై.. సీఐడీ

డిస్టిలరీల్లో ప్రత్యేక బృందాల సోదాలు

ఈనాడు, కాకినాడ- న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం, జగ్గంపేట గ్రామీణం, రంగంపేట: వైకాపా ప్రభుత్వంలో ఎన్నడూ వినని బ్రాండ్లు, రకరకాల లేబుళ్లతో నాసిరకం మద్యం మార్కెట్ మెట్లెక్కింది. ప్రజల ఆరోగ్యం దెబ్బతింది. ప్రాణాలు కోల్పోయే పరిస్థితీ ఎదురయ్యింది. మద్యం దుకాణాల్లో ఆన్‌లైన్ చెల్లింపులకు అవకాశం ఇవ్వకపోగా.. పెద్ద ఎత్తున నగదు లావాదేవీలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారు.. ఈ భారీ మద్యం కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సీఐడీ రంగంలోకి దిగింది. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి, రంగంపేట మండలాల్లోని మద్యం డిస్టిలరీల్లో సీఐడీ అధికారుల బృందాలు మంగళవారం ముమ్మర తనిఖీలు చేపట్టాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి వరకు సుదీర్ఘంగా సోదాలు కొనసాగాయి. ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ అధికారులు సైతం పాల్గొని సీఐడీ బృందాలకు సహకారం అందించారు.

● అనపర్తి మండలం కొప్పవరం గ్రామ సమీప బీడీహెచ్ అగ్రో వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో విశాఖ సీఐడీ డీఎస్పీ నాగేంద్ర భూపాల్ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్సైలు, ఇతర సీఐడీ, ఎక్సైజ్, పోలీసు సిబ్బంది 20 మంది సోదాల్లో పాల్గొన్నారు. గడిచిన ఏడేళ్లుగా ఈ పరిశ్రమ కార్యకలాపాలపై ఆరా తీశారు. 1.20 లక్షల కేసుల సామర్థ్యం ఉన్న ఐఎంఈఎల్ తయారీ పరిశ్రమలో కీలక దస్త్రాలు నిశితంగా పరిశీలించారు. అనుమతులు, ఉత్పత్తుల తీరుపై ఆరా తీశారు.

● రంగంపేట మండలం కోటపాడులో 1.50 కోట్ల సీసాల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న పీఎంకే డిస్టిలేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సీఐడీ డీఎస్పీ కుమారస్వామి ఆధ్వర్యంలో 15 మంది సోదాల్లో పాల్గొన్నారు. ఎక్సైజ్ డిస్టిలేషన్, పోలీసు, రెవెన్యూ అధికారులూ ఉన్నారు.

● రంగంపేట మండలం నల్లమిల్లిలోని ప్రాగ్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్‌లో డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 20 మంది వరకు సీఐడీ, ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

కీలక ఆధారాలు స్వాధీనం..

తనిఖీల్లో కీలక దస్త్రాలను సీఐడీ బృందం పరిశీలించింది. వాటితో పాటు హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకుంది. ఆయా డిస్టిలరీల్లో తయారీలకు ఉన్న అనుమతులు, ఉత్పత్తుల తీరు నిశితంగా పరిశీలించారు. కొన్ని చోట్ల తేడాలు గుర్తించారు. వెలుగుచూసిన లోపాలు, ఇతర అంశాలేవీ బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. ఈ ప్రక్రియ జరుగుతున్నంతసేపు అటువైపు ఇతరులెవ్వరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. ప్రధానంగా 2019 నుంచి 2024 మధ్య వైకాపా ప్రభుత్వంలో మద్యం తయారీ, సరఫరాలకు సంబంధించిన దస్త్రాలపై పూర్తిస్థాయిలో సీఐడీ ఆరా తీసినట్లు తెలుస్తోంది.



రంగంపేట: నల్లమిల్లిలో సీఐడీ తనిఖీ చేసిన డిస్టిలరీ

అంగన్‌వాడీ కేంద్రాలు.. అభివృద్ధికి అడుగులు



కూటమి ప్రభుత్వంలో అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ పట్టనుంది. ఆర్థిక సంఘం నిధులతో వీటి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. మౌలిక సదుపాయాల కల్పన, పోషణ్-2.0 సమీకృత పోషకాహార మద్దతు కార్యక్రమం అమలు తదితర అంశాలపై కలెక్టర్ మంగళవారం సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను చేపట్టే పనులకు సంబంధించి ప్రణాళిక అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కౌమార దశలో ఉన్న బాలికల్లో పోషకాహార లోపం సమస్యలు పరిష్కరించేందుకు సక్షం అంగన్‌వాడీ, పోషణ 2.0 సమీకృత పోషకాహార మద్దతు కార్యక్రమం అమలుకు 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించింది. వాటితో అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలు మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు.

ఆకుకూరల పెంపకం

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ వాటికాస్ కాంపోనెంట్ కింద యూనిట్‌కు రూ.10 వేలతో పచ్చని ఆకుకూరలు(8 రకాలు), ఔషధ మొక్కలు, పండ్ల మొక్కలు 5 లేదా 6 పెంచాల్సి ఉంటుంది. వీటికోసం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సాంకేతికతతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

704 కేంద్రాల్లో పోషణ్ వాటికాస్

జిల్లాలో 704 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలున్నాయి. వీటిలో 173 కేంద్రాల్లో మరుగుదొడ్లు, 78 చోట్ల తాగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయాల్సి ఉందని ఐసీడీఎస్ పీడీ విజయకుమారి చెప్పారు. రాజమహేంద్రవరం డివిజన్‌లో పంచాయతీరాజ్ శాఖ, కొవ్వూరు డివిజన్‌కు గ్రామీణ నీటి పారుదల సరఫరా విభాగం ఆధ్వర్యంలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. జిల్లాలో 704 కేంద్రాల్లో పోషణ్ వాటికాస్ కింద ఆకుకూరలు, పండ్ల మొక్కల పెంపకం చేపడతామన్నారు.

ఏం చేస్తారంటే..

అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, వాల్ పెయింటింగ్, తాగునీటి వ్యవస్థ కోసం నిధులు విడుదల చేశారు. వాల్ పెయింటింగ్‌కు అనుబంధంగా చేయాల్సిన పనుల కోసం రూ.19,800, మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.36 వేలు, పోషణ్ వాటికాస్‌కు రూ.10 వేలు చొప్పున కేటాయించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం మార్గదర్శకాలను అనుసరించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్తు సరఫరా, తాగునీరు తదితర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు.

సాగునీటి విడుదల

ధవళేశ్వరం: ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి మంగళవారం 7,800 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేశామని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు 1300, 1500, 5000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాటన్ బ్యారేజీ వద్ద 10.90 అడుగుల నీటిమట్టం కొనసాగుతోందన్నారు. 39,347 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నట్లు వివరించారు.

బాల కార్మికులుంటే ఈ నంబర్లకు ఫోన్ చేయండి

రాజమహేంద్రవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. దీనిపై జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. జాతీయ రహదారి వెంబడి ఉండే దాబాలు, ఇటుక బట్టీలు, మెకానిక్ షెడ్లు తదితర చోట్ల బాలకార్మికులు పనిచేస్తున్నారని, పిల్లలతో పనిచేయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలలు భిక్షాటన చేయడం, వివిధచోట్ల పనిచేస్తుండటం చేస్తే 94925 55064, 94925 55066, 94925 55067 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని జిల్లా కార్మికశాఖ సహాయ కమిషనర్ బి.ఎస్.ఎం.వలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా గోడపత్రికలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

ఉచిత ఇసుక పేరు.. అక్రమార్కుల జోరు

అనుమతుల ముసుగులో ట్రాక్టర్లపై యథేచ్ఛగా తరలింపు

న్యూస్‌టుడే, నిడదవోలు

ప్రజలకు ఇసుక అందుబాటులోకి తేవడంతోపాటు నిర్మాణ రంగ కార్మికులకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చింది. జిల్లాలో 16 రీచ్‌లలో తవ్వకాలకు అనుమతులు మంజూరు చేసింది. ఇంత వరకు గోదావరిలో ఇసుక తవ్వి తరలించేందుకు ఎడ్లబండ్లకు మాత్రమే అనుమతులు ఉండేవి. ప్రస్తుతం ట్రాక్టర్లకూ అనుమతులు ఇవ్వడంతో ఇసుక మాఫియా విజృంభిస్తోంది. రెండు రోజులుగా నిడదవోలు నియోజకవర్గంలోని పలు ర్యాంపుల నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక భారీగా తరలిపోతోంది.

నిడదవోలు మండలం రావివారిపాలెం, జీడిగుంట, పెండ్యాల, కానూరు, తీపర్రు ప్రాంతాల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపు చేపట్టారు. ప్రధానంగా పెండ్యాలలో 15 నుంచి 20 వరకు స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ద్వారా గోదావరి నుంచి ఇసుక తెచ్చి అక్కడ నిల్వ చేస్తున్నారు. అనంతరం లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయాలు జరుపుతున్నారు. దీని వెనుకున్న అక్రమార్కుల జాబితా పెద్దదిగానే ఉంది. నాలుగురైదుగురు కలిసి సిండికేట్‌గా ఏర్పడి భారీగా లాభపడుతున్నారు. వీరు 10 టన్నుల లారీ ఇసుక రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు, 18 నుంచి 20 టన్నుల లారీ ఇసుక రూ.10 వేల నుంచి రూ.12 వేలకు విక్రయాలు చేస్తున్నారు. దీనికి రవాణా ఖర్చులు అదనం.



పెండ్యాల వద్ద గోదావరిలో ఇసుక కోసం వచ్చిన ట్రాక్టర్లు


వాహనాలు అద్దెకు తీసుకుని మరీ...

కొందరు అక్రమార్కులు ట్రాక్టర్లను వేరే ప్రాంతం నుంచి అద్దెకు తెచ్చి మరీ తవ్వకాలు జరుపుతున్నారు. ఉదాహరణకు నందమూరు నుంచి ఇసుక కోసం వచ్చిన ట్రాక్టర్‌కు కిరాయి ఇచ్చి లోడు పెండ్యాలలో దింపేలా ఒప్పందం చేసుకున్నారు. ఇటువంటివి కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. అక్రమంగా నిల్వ చేస్తున్న పాయింట్ల వద్ద ఏ ట్రాక్టర్ ఎన్ని ట్రిప్పులు వేసిందో రాసుకోవడానికి ప్రత్యేకంగా సిబ్బందిని కూడా నియమించారంటే వ్యాపారం ఏ స్థాయిలో సాగుతుందో ఊహించవచ్చు. ఈ లావాదేవీలన్నీ బహిరంగంగా జరుగుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

కఠిన చర్యలు చేపడతాం..

ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నాం. అక్రమ నిల్వల ఆరోపణలపై స్వయంగా పరిశీలన చేస్తాం. ఎక్కడైనా నిల్వలు బయటపడితే బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు చేపడతాం.

\- నాగరాజు నాయక్, తహసీల్దార్, నిడదవోలు



పెండ్యాలలో ట్రాక్టర్ల ద్వారా దిగుమతి చేస్తున్న ఇసుక... పక్కనే ఎగుమతికి సిద్ధంగా ఉన్న లారీ

24, 25 తేదీల్లో అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

శ్యామలాసెంటర్(రాజమహేంద్రవరం): జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీల్లో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో అథ్లెటిక్స్ జిల్లా జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 24న అండర్-14, 25న అండర్-17 విభాగంలో ఎంపికలు జరుగుతాయన్నారు.

ఉద్యోగ మేళా రేపు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): వికాస ఆధ్వర్యంలో ఈ నెల 24న కలెక్టరేట్ వద్ద ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు సంస్థల్లో ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమా, బీటెక్ అర్హత కలిగిన 30 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులన్నారు.



సమీక్షలో ఎస్పీ నరసింహకిషోర్, ఏఎస్పీ సుబ్బరాజు, ఇతర సిబ్బంది

విశ్వసనీయత పెంపొందించేలా విధులు: ఎస్పీ

దానవాయిపేట(రాజమహేంద్రవరం): ప్రజల్లో పోలీసు శాఖ పట్ల విశ్వసనీయత పెంపొందేలా ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో మంగళవారం నేరసమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది.. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు పాత నేరస్థులు, రౌడీషీటర్లపై నిఘా పెట్టాలన్నారు. బాలికలు, మహిళల అదృశ్యం కేసుల విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు.

WANTED

Sri Lalitha Enterprises Industries Pvt Ltd., Peddapuram (LALITHA BRAND RICE) invites applications for the following posts

MANAGER (SALES) : **Any Degree**

DEPUTY MANAGER(HR) : **M.B.A(HR)/MHRM**

HARDWARE/NETWORK EXECUTIVE : **Any Degree/Diploma**

The incumbents should have relevant experience in any large scale manufacturing industry in similar capacity. Attractive salary and other perks will be offered to the deserved candidates. Interested candidates may please forward the detailed resume to hr.sleipl@gmail.com.



(c) eenadu

ఎగిరొచ్చే అందం.. కోరింగతో బంధం

విదేశీ వలస పక్షుల రాకకు సమయం ఆసన్నం



● బ్లాక్ వింజెడ్ స్టిల్ట్



● ఇండియన్ స్కిమ్మర్

– న్యూస్‌టుడే, తాళ్లరేవు

సంగీతం వినిపించినట్లు కిలకిలా రావాలు.. ఆకాశానికి రంగేసినట్లు కనువిందు చేసే అందాలు.. ఎగిసిపడే సముద్ర కెరటాల దగ్గర.. గలగలా పారే గోదావరి తీరాన.. దట్టమైన పచ్చదనం మీదుగా విన్యాసాలు.. ఎటుచూసినా కనుల విందే. శీతాకాలం ప్రవేశంతోనే కోరింగలో సందడి వాతావరణం నెలకొంటుంది. సంతానోత్పత్తి, ఆహార అన్వేషణలో భాగంగా వేల కిలోమీటర్లు దాటి వేలాదిగా ఇక్కడికి చేరుకుంటాయి. కాకినాడ జిల్లా కోరింగ అభయారణ్యంలోని మడ అడవుల్లో ఆహారం లభించే చోట ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటాయి. ఆరునెలల పాటు ఉండి తిరిగి వెళ్తాయి.

ఎల్లలు దాటి ప్రయాణం...

సైబీరియా, మంగోలియా, రష్యా, చైనా, ఒడిశాలోని మహానది, చంబల్ ప్రాంతాల నుంచి విదేశీ వలస పక్షులు కోరింగ అభయారణ్యానికి చేరుకుంటాయి. ఇప్పటికే ఐ.పోలవరం మండలం భైరవపాలెంకి ఇండియన్ స్కిమ్మర్ పక్షులు వచ్చాయి. నవంబరు నుంచి మార్చి వరకు ఈ అభయారణ్యంలోని 12 ప్రాంతాల్లో కనిపిస్తాయి. కోరింగలోని హోప్ ఐలాండ్, కాకినాడ ఏటిమొగ, కుంభాభిషేకం, బీచ్, బ్యాక్ వాటర్ కెనాల్, తాళ్లరేవు మండలం చొల్లంగి ఉప్పు మడులు, గాడిమొగ, కాట్రేనికోన మండలం సాంక్ట్ మెంట్, పండి, పోర, ఉప్పల గుప్తం మండలం ఎస్.యానాం జి. కె.పోర ప్రాంతాల్లో విహరిస్తాయి.



జి. కె.పోర వద్ద వలస పక్షులకు అనువైన ప్రాంతం ఇది. మడ అడవులు, చిత్తడి నేలలు వీటికి ఆహారం దొరికే ప్రాంతాలు.

ఆహార అన్వేషణ..



● రఫ్స్

సైబీరియా, మంగోలియా, రష్యా, చైనా వంటి దేశాల్లో పక్షులు ఉండే ప్రదేశాలు ఈ సీజన్‌లో మంచుతో కప్పేసి ఉంటాయి. ఆహార కొరత, ప్రతికూల పరిస్థితుల కారణంగా అక్టోబరు నుంచి మార్చి వరకు ఇక్కడికి చేరుకుంటాయి. నత్తలు, చేపలు, జూప్లాంక్టన్, వామస్ ఆహారాన్ని అధికంగా తింటాయి.

2024లో గుర్తించిన జాతులు: 108
కోరింగ అభయారణ్యం విస్తీర్ణం: 235.76 చ.కి.మీ.
పొడవు: 15 కిలోమీటర్లు
మడ అడవులు: 193 హెక్టార్లు

జనవరిలో గణన..

ఏటా జనవరిలో విదేశాల నుంచి వచ్చే పక్షులను లెక్కిస్తారు. ఇందులో వివిధ సంస్థలు పాల్గొంటాయి. ఒక్కో చోట అయిదుగురు చొప్పున 12 ప్రాంతాల్లో 12 బృందాలను ఏర్పాటు చేస్తారు. ప్రత్యేక కెమెరాల ద్వారా పక్షులను గుర్తిస్తారు. 2011లో ప్రారంభమైన ఈ ప్రక్రియ ఏటా కొనసాగుతోంది. 2016 నుంచి పక్షుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. స్కిమ్మర్ అంతరించిపోతున్న పక్షుల జాబితాలో చేరడం గమనార్హం.

యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు జయప్రదం చేయాలి

కాకినాడ నగరం, సాంబమూర్తినగర్: యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని పీడీఎఫ్ పూర్వ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. స్థానిక కచేరీపేట యూటీఎఫ్ హాల్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపించకపోతే భవిష్యత్తులో ఉద్యమం తప్పదన్నారు. యూటీఎఫ్ కార్యాలయం పక్కనే ఏర్పాటుచేసిన మద్యం దుకాణాన్ని మరో చోటుకు మార్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంకె వెంకటేశ్వరరావు, ఎంటీవీ సుబ్బారావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయకర్, ఈఎస్ఎస్ఎల్ ప్రసాద్, కాకినాడ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీవీ నగేష్, తోటకూరి చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి అన్నారాము, ఎస్.జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

నేడు నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికలు

మసీదు సెంటర్(కాకినాడ): ఏపీ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి టి.సరదన మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల రోజున అభ్యర్థులు, ఓటర్లు పాటించాల్సి నియమ నిబంధనలపై అవగాహన కల్పించామన్నారు. అధ్యక్ష పదవి, ఉపాధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నిక జరగనుందన్నారు. బుధవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జీజీహెచ్‌లోని రేడియాలజీ సెమినార్ హాలులో జరిగే పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి తప్పనిసరిగా గుర్తింపుకార్డు తీసుకురావాలన్నారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి వెంటనే ఫలితాలు విడుదల చేస్తామన్నారు.

అయిదో విడత ఐటీఐల్లో ప్రవేశాలకు అవకాశం

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ ఐటీఐలు, కాకినాడ, జగ్గంపేట, ప్రైవేటు ఐటీఐలలో 2024-25 సంవత్సరంలో ప్రవేశాల కోసం అయిదో విడత నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రెండు జిల్లాల కన్వీనర్ ఎం.వి.జి.వర్మ తెలిపారు. అభ్యర్థులు ఈనెల 26వ తేదీలోగా ఆన్‌లైన్‌లో iti.ap.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులు సర్టిఫికెట్లను తప్పనిసరిగా రెండు జిల్లాల్లో తమకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా పరిశీలన చేయించుకోవాలని సూచించారు. వీరికి ప్రవేశాలు కల్పించేందుకు ప్రభుత్వ ఐటీఐలలో 28వ తేదీన, ప్రైవేట్ ఐటీఐలలో 30వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బహిరంగ వేలం
తేదీ: 24-10-2024 (గురువారం)

Veh. No.	Vehicle Description	Year
AP39UE9549	MARUTHI ERTIGA-P	2016
AP05TG4939	BHARAT BENZ 2523 FBT-T	2018
AP35AH6166	SWIFT DZIFE VDI DIESEL 5 SEATER	2016
AP16TD5133	TATA MAGIC-P	2013
AP39UB4497	MAHINDRA ALFA PLUS BS6	2022
AP07TD9154	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2014
AP03TF3389	AL 3718 IL FBT	2018
AP39X8104	MAHINDRA BOLERO PICK UP	2019
AP39TL2455	AL DOST PLUS	2020

వేలం జరుగు ప్రదేశం
శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.
శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,
D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి.
0883-2465088, 98499 81384

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వరంగ సంస్థ)
ప్రధాన కార్యాలయం: గుంటూరు-522002

ముఖ్య గమనిక

ఖాతాదారుల బ్యాంకింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, మేము మా సాంకేతిక వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తున్నాము. దీని కారణంగా, మా మొబైల్ బ్యాంకింగ్ / ఇంటర్నెట్ బ్యాంకింగ్ / WhatsApp బ్యాంకింగ్ / UPI / IMPS / AEPS / BBPS / ATMs / ATM Cards / POS / E-Com / ఆన్ లైన్ లావాదేవీలు / మిస్డ్ కాల్ లేదా SMS బ్యాలెన్స్ విచారణ మొదలగు సేవలు 25.10.2024 (6.00 pm) నుండి 28.10.2024 (10.00 am) వరకు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని దయచేసి గమనించవలసిందిగా మనవి. ఖాతాదారులందరు సహకరించవల్సిందిగా ప్రార్థిస్తున్నాము.

తేది : 23.10.2024 సం/- జనరల్ మేనేజర్, ప్రధాన కార్యాలయము, గుంటూరు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నిడదవోలు బ్రాంచ్ (01437), తూ॥గో॥జిల్లా
అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్ వివరములు : పేరు : శ్రీ ఇ. లాలు, మొబైల్ నెం.9948949553
ఆస్తి తనిఖీ కొరకు : 9912954666, 9493692262

ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1) ఋణగ్రహీత : శ్రీమతి దాపర్తి అనూష, భర్త : లక్ష్మీ నరసింహారావు, డి.నెం.1-120, సాయిబాబా గుడి దగ్గర, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా మరియు హామీదారులు : శ్రీ దాపర్తి లక్ష్మీ నరసింహారావు, తండ్రి : అచ్యుతరావు, డి.నెం.1-120, సాయిబాబా గుడి దగ్గర, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : 05.07.2024. చెల్లించవలసిన బాకీ మొత్తము : ACC లోన్ ఖాతా నెం.35597428549 కు రూ.2,60,72,716/- + P LAP లోన్ ఖాతా నెం.37040624950 (SBI RASMECC, రాజమహేంద్రవరం) కు రూ.25,12,988/- వాటి మొత్తం తేది.04.07.2024 నాటికి రూ.2,85,85,704/- (అక్షరాలా రెండు కోట్ల ఎనభై ఐదు లక్షల ఎనభై ఐదు వేల ఏడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.05.07.2024 నుండి పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి.

స్థిరాస్తి వివరములు :
తేది.09.03.2015 నాటి రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు నెం.1125/2015 ప్రకారం
తేది.22.03.2021 నాటి రిజిస్టర్డు రెక్టిఫికేషన్ దస్తావేజు డాక్యుమెంట్ నెం.1689/2021 ప్రకారం
ప॥గో॥జిల్లా, కొవ్వూరు టౌన్ మరియు మండలం, సమీప డోర్ నెం.15-9-76, ఎల్.పి.నెం.0001/2020/1076, ఆర్.ఎస్.నెం.518, రివైజ్‌డ్ ఆర్.ఎస్.నెం.518/3 మరియు 518/2ఎ లో మొత్తము ఎకరా.4.22 సెంట్లలో పడమర వైపు ఎకరా.3.12 సెంట్లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి దాపర్తి అనూష, భర్త : లక్ష్మీ నరసింహారావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఈ రోజు మద్దిపట్ల సత్య ప్రసన్న గారి భూమి నాకు అమ్మబడినది, శీలంశెట్టి జయ్ శ్రీనివాస్ గారి భూమి, దక్షిణం : చెరుకూరి వెంకట రావు, కంఠమని హనుమంతరావు, పడమర : సక్కా నరస్వతి మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శీలంశెట్టి జయ్ శ్రీనివాస్ గారి స్థలం, ఆర్.ఎస్.నెం.517, 516/2 లో భూమి, 40 అ॥ల వెడల్పుతో ఉమ్మడి రోడ్డు మున్సిపల్ రోడ్డుకు వెళ్ళు దారి.

రిజర్వు ధర : రూ.4,00,00,000/- (అక్షరాల నాలుగు కోట్లు రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.40,00,000/- (అక్షరాల నలభై లక్షలు రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేలు రూపాయలు మాత్రమే)
ఇ-వేలం తేది : 25.11.2024, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.24.10.2024 నుండి 24.11.2024 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices/sarfaesi-and -others లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ పిఎస్‌బి అలియన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్: https://www.ebkray.in టోల్ ఫ్రీ ఫోన్ నెం.8291220220 ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

తేది : 22.10.2024, ప్రదేశం : నిడదవోలు సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యార్థులకు వీరగాథల పోటీలు

దేశభక్తి అంశాల ప్రాతిపదికన కార్యక్రమం

న్యూస్‌టుడే, రాజానగరం

కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వీరగాథ 4.0 పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా వీరగాథ పోటీలను ప్రభుత్వ పాఠశాల్లో నిర్వహిస్తోంది. ఈ పోటీలు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రంతో పాటు ప్రోత్సాహక నగదు అందజేస్తారు. రాష్ట్ర స్థాయి విజేతలకు జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలకు కేంద్ర మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేలు నగదు బహుమతిని అందజేస్తారు.



తాము రూపొందించిన చిత్రాలతో విద్యార్థులు

నిర్వహించే అంశాలు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. 3-5 తరగతుల విద్యార్థులకు పద్యం, 150 పదాలకు మించకుండా ఒక కథ, చిత్రలేఖనం.. 6-8 తరగతుల విద్యార్థులకు పద్యాలు, చిత్రలేఖనంతో పాటు 300 పదాల కథ.. 9-10 తరగతుల వారికి పద్యాలు, చిత్రలేఖనం, 700 పదాల వ్యాసరచన.. 11-12 తరగతుల వారికి వెయ్యి పదాలతో వ్యాసరచన, పద్యాలు, చిత్రలేఖనం, వీడియో పాటు ఒకటి, రెండు నిమిషాల నిడివితో వీడియో ప్రదర్శన పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలు ప్రధానంగా దేశభక్తి, చరిత్ర ఆధారంగా ఉంటాయి.



వీర్‌గాథ 4.0 లోగో

విజేతల ఎంపిక ఇలా..

ప్రతి పాఠశాల నుంచి నాలుగు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురిని వీరగాథ 4.0 పోర్టల్‌లో నమోదు చేస్తారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ఎంపికైన నలుగురిని రాష్ట్ర స్థాయికి, అక్కడ ప్రతిభ కనబరిచిన ఎనిమిది మందిని జాతీయ స్థాయికి పంపుతారు. జాతీయ స్థాయిలో ఒక్కో విభాగం నుంచి 25 మంది చొప్పున మొత్తం వంద మంది విజేతలను ఎంపిక చేస్తారు.

జిల్లా స్థాయిలో 17 నుంచి...

వీరగాథ 4.0 పోటీలు మండల స్థాయిలో ఇప్పటికే పూర్తికాగా ఈ నెల 17 నుంచి నవంబరు 10 వరకు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో నవంబరు 12 నుంచి 30 వరకు.. జాతీయ స్థాయిలో డిసెంబరు 4 నుంచి 24వ తేదీ వరకు ఈ పోటీలు జరుపుతారు.



కొత్త వరివంగడాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

నల్ల.. ఎర్ర బియ్యంతో మేలు

తాళ్లపూడి: నల్ల, ఎర్రబియ్యం ఆరోగ్యానికి మంచివని, వాటిలో మంచి పోషక విలువలు ఉన్నాయని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ చల్లా వెంకటరమణ, మానుకొండ శ్రీనివాసు తెలిపారు. మండలంలోని వేగేశ్వరపురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం అనంతరం పరిశోధన నిమిత్తం సార్వాలో సాగు చేసిన కొత్త వరి వంగడాలను శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పరిశీలించారు. రైతులు ఎన్నుకున్నప్పుడు నూతన వరి వంగడాలపై దృష్టిసారించాలన్నారు. బీపీటీ 2841(నల్లబియ్యం), బీపీటీ 2858(ఎర్ర బియ్యం) బీపీటీ 3082 రకాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. జిల్లాలో రానున్న రబీలో అనుకూలమైన 1121, ఎంటీయూ 1293, ఎన్‌ఎల్‌ఆర్ 34449 రకాలను సాగు చేసుకోవాలన్నారు. మినుము పైరులో చిత్త పురుగు, పల్లాకు తెగులు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఏడీఏ జయరామలక్ష్మి, ఏవో రుచిత, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

హత్యకేసులో ప్రధాన నిందితుడు మాజీ మంత్రి కుమారుడే

- కొత్తపేటలో డీఎస్పీ గోవిందరావు వెల్లడి
- శ్రీకాంత్‌కు వైద్య పరీక్షలు
- రాత్రి 11.10కు అమలాపురంలో న్యాయమూర్తి ఎదుట హాజరు

ఈనాడు, రాజమహేంద్రవరం - న్యూస్‌టుడే, కొత్తపేట, రావులపాలెం, అమలాపురం పట్టణం/గ్రామీణం: డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లికి చెందిన వాలంటీరు, వైకాపా నాయకుడు జనుపల్లి దుర్గాప్రసాద్‌ను మాజీ మంత్రి విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ పథకం ప్రకారమే హత్య చేయించారని కొత్తపేట డీఎస్పీ గోవిందరావు వెల్లడించారు. తమిళనాడులోని మధురైలో అరెస్టు చేసిన శ్రీకాంత్‌ను మంగళవారం రాత్రి 9.40 గంటల సమయంలో కొత్తపేట డీఎస్పీ కార్యాలయానికి తీసుకొచ్చారు. రాత్రి 11.10 గంటలకు అమలాపురంలో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ గౌరీశంకర్‌రావు ఎదుట హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించారు. అంతకుముందు హత్య కేసు వివరాలను కేసు దర్యాప్తు అధికారి, కొత్తపేట డీఎస్పీ గోవిందరావు మీడియాకు వివరించారు. 2022 జూన్ 6న జరిగిన హత్యకు సంబంధించి అయినవిల్లిలో నమోదైన కేసులో అప్పటి దర్యాప్తు అధికారులు సేకరించిన ఆధారాలతో పాటు, మరిన్ని సాంకేతిక ఆధారాలతో ఈనెల 18న అనుమానితుడు వడ్డే ధర్మేశ్‌ను విచారించామన్నారు. హత్యకు సంబంధించిన వివరాలన్నీ ఆయన వెల్లడించారన్నారు. అతని స్టేట్‌మెంట్‌తో పాటు ఇతర ఆధారాల మేరకు సమగ్ర దర్యాప్తు చేసి కేసులో ప్రధాన నిందితుడు పినిపే శ్రీకాంత్ అని నిర్ధారించామన్నారు. ధర్మేశ్‌ను 18న అరెస్టు చేసిన తరువాత శ్రీకాంత్ పరారయ్యారని చెప్పారు. సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి హైదరాబాద్, తమిళనాడులోని మధురై ప్రాంతాలకు వెళ్లిపోగా ప్రత్యేక బృందం సోమవారం రాత్రి అరెస్టు చేసిందన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ

వ్యక్తిగత కారణాల వల్లే హత్య..

జనుపల్లి దుర్గాప్రసాద్‌ను వ్యక్తిగత కారణాల వల్ల శ్రీకాంత్ హత్య చేయించారని డీఎస్పీ వెల్లడించారు. నిందితుడు ధర్మేశ్ వైకాపా సోషల్ మీడియా కన్వీనర్‌గా వ్యవహరించేవారన్నారు. దుర్గాప్రసాద్‌తో ఏర్పడిన వ్యక్తిగత కారణాలు, మనస్పర్థల వల్ల అతణ్ని హత్య చేసేందుకు శ్రీకాంత్ 2022 జూన్ 5న ప్రణాళిక చేశారన్నారు. అందులో భాగంగా ధర్మేశ్.. దుర్గాప్రసాద్‌ను కోటిపల్లి రేవు వద్దకు తీసుకెళ్లగా మరో నలుగురు కలిసి అతని మెడకు తాడు బిగించి హత్య చేసినట్లు తేలిందన్నారు. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చామన్నారు. మరికొందరు నిందితుల్ని విచారించాల్సి ఉందన్నారు.



కారు ఎక్కి నినాదాలు చేస్తున్న పినిపే శ్రీకాంత్

రూ.లక్ష ఇచ్చా.. గేటు వద్ద నినాదాలు

అతని కొడుక్కి నేను పేరు పెట్టా.. దుర్గాప్రసాద్ చనిపోతే నేను వాళ్ల ఇంట్లో రూ.లక్ష ఇచ్చా. కేసు దర్యాప్తు చేయమని అప్పటి ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డికి మూడుసార్లు కోరానని హత్య కేసు ప్రధాన నిందితుడు శ్రీకాంత్ అన్నారు. కొత్తపేట నుంచి అమలాపురం తరలిస్తున్న క్రమంలో వాహనం ఎక్కుతూ బిగ్గరగా అరిచి ఈ అంశాలను పేర్కొన్నారు. అమలాపురం కోర్టు ప్రధాన ద్వారం వద్ద వైకాపా శ్రేణులు శ్రీకాంత్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని అందర్నీ అక్కడి నుంచి పంపేశారు.

పరిశ్రమ మూసే వరకు పోరాటం



గుమ్మళ్లదొడ్డిలో దీక్ష చేపట్టిన శివగణేష్, సూర్యచంద్ర

గోకవరం, న్యూస్‌టుడే: ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న అస్సాగో ఇథనల్ పరిశ్రమను మూసే వరకు తమ పోరాటం ఆగదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మరోతి శివగణేష్, నాయకుడు పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో రామాలయం వద్ద మంగళవారం ఉదయం వీరు ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు. పరిసర గ్రామస్థులు వచ్చి వీరికి సంఘీభావం తెలిపారు. శివగణేష్ మాట్లాడుతూ.. పరిశ్రమ నుంచి వెలువడుతున్న దుర్వాసన, బూడిద తో గుమ్మళ్లదొడ్డితో పాటు సమీప గ్రామాలు బావాజీపేట, వెదురుపాక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం కారణంగానే తీరప్రాంతాలలో ఏర్పాటు చేయాల్సిన ఇటువంటి పరిశ్రమను గ్రామాల మధ్య ఏర్పాటు చేశారన్నారు. పరిశ్రమ శంకుస్థాపన రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆందోళనకు దిగితే తమను పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. సూర్యచంద్ర మాట్లాడుతూ.. గ్రామసభలు ఏర్పాటు చేయలేదు. వ్యర్థ జలాలను ఏం చేస్తున్నారో చెప్పడం లేదన్నారు. పరిశ్రమను మూసే వరకు తమ దీక్ష కొనసాగుతుందన్నారు.

రికార్డులతో సభలకు హాజరుకావాలి

నామవరం (రాజానగరం): గ్రామ సభలకు హాజరయ్యే సిబ్బంది సంబంధిత గ్రామాలకు చెందిన రెవెన్యూ రికార్డులతో హాజరు కావాలని, అలాగే సదరు సభలలో తమ సమస్యలపై ఫిర్యాదు చేసే వ్యక్తులు నిర్ధారిత పత్రాలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. మండలంలోని నామవరంలో మంగళవారం నిర్వహించిన రీసర్వే సభకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు, భూయజమానులతో ముఖాముఖి మాట్లాడారు. రీసర్వే ప్రాజెక్ట్‌లో భాగంగా సర్వే పూర్తి అయిన గ్రామాల్లో వివిధ భూసమస్యలపై సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అభ్యంతరాలపై భూమి వాస్తవిక కొలతలు, డాక్యుమెంట్ ప్రకారం ఉన్న కొలతలు, రీసర్వే సందర్భంగా వచ్చిన కొలతల ఆధారంగా పరిశీలన చేయనున్నట్లు చెప్పారు. సంబంధిత అర్జీదారులు సామూహిక పత్రంతో సభలకు రావాలన్నారు. రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, తహసీల్దారు ఎన్.లక్ష్మీలావణ్య, ఎంపీడీఓ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	11,500
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	13,000-13,500
కొత్త (పచ్చి) కాయ	12,500-13,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

ఆర్టీసీ అప్రెంటిస్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

సాంబమూర్తినగర్ (కాకినాడ): ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్‌నకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కోనసీమ జిల్లాకు సంబంధించి డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, వెల్డర్, కాకినాడ జిల్లాకు డీజిల్ మెకానిక్, మోటారు మెకానిక్, వెల్డర్, తూర్పుగోదావరి జిల్లాకు డీజిల్ మెకానిక్, మోటారు మెకానిక్ ట్రేడ్లలో అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. ఐటీఐ పూర్తిచేసిన ఆసక్తిగల అభ్యర్థులు www.apprenticeship-india.gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు నవంబరు 8న ఉదయం 10 గంటలకు విజయనగరంలోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో హాజరుకావాలని, వివరాలకు 08922-294906 నంబరులో సంప్రదించాలన్నారు.

యువతిని బలవన్మరణానికి ప్రేరేపించిన ప్రియుడు

ఆన్‌లైన్ పేమెంట్‌తో పురుగుమందు కొనిచ్చిన ఉన్మాదం

సర్పవరం జంక్షన్(కాకినాడ): 'ప్రేమించానన్నాడు. చనువు పెంచుకున్నాడు. కొన్నాళ్లకే మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు. నిలదీసిన ప్రియురాలికి పురుగుమందు కొనిచ్చి.. ఆమె బలవన్మరణానికి కారణమయ్యాడు. ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సర్పవరం స్టేషన్ సీఐ పెద్దిరాజు వివరాల ప్రకారం.. యు.కొత్తపల్లి ఇసుకపల్లికి చెందిన మురికి ఉమామహేశ్వరరావు కాకినాడ గొడారిగుంటకు చెందిన యువతి(24)ని 2017 నుంచి ప్రేమిస్తూవచ్చాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి చనువుగా మెలిగాడు. అందుకు పెద్దలు ఒప్పుకోవడం లేదని చెప్పుకొచ్చాడు. ఇటీవల మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడు. విషయం తెలిసిన అతని ప్రియురాలు ఈ నెల 14న అతన్ని నిలదీయడంతో చస్తే చావు, నా పెళ్లికి అడ్డురాకు అంటూ ఆత్మహత్యకు ప్రేరేపించగా పురుగుమందు కొనేందుకు దుకాణానికి వెళ్లింది. ఆమె అడ్డు తొలగించుకోవాలని భావించిన ఉమామహేశ్వరావు ఆన్‌లైన్ ద్వారా దుకాణ యజమానికి నగదు చెల్లించి ప్రియురాలికి పురుగుమందు కొనిచ్చాడు. అది తాగి ఆమె ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదుతో సర్పవరం పోలీసులు ఉమామహేశ్వరరావును మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని సీఐ తెలిపారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

INDUSTRY

MACHINERY FOR SALE

టైర్ల రీట్రేడింగ్ మెషినరీ & కోళ్ళ ప్రాసెసింగ్ మెషినరీ అమ్మకం. శ్రీ వాసవీ కోల్డ్ రీట్రేడర్స్ ప్రై॥ లి॥, ధవళేశ్వరం, రాజమండ్రి. ✆ 98487 05882, 70138 90047.

REAL ESTATE

HOUSE FOR SALE

PEDDAPURAM

★★★ **ఇండివిడ్యువల్ హౌస్** కేవలం 30 మరియు 45 లక్షలు మాత్రమే. సామర్లకోట రైల్వేస్టేషన్‌కి అతిదగ్గరలో ఓపెన్ ప్లాట్స్ కూడా కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, 80% బ్యాంక్ లోన్. ✆ 94922 22424.

PLOT FOR SALE

GENERAL

పిఠాపురం YSR గార్డెన్స్ లో వెస్ట్ ఫేసింగ్ 209 గజాలు, 40 ft. రోడ్, 33x57 ఇళ్ల మధ్యలో స్థలం అమ్మకమునకు కలదు. గజం Rs.25,000/-, నో బ్రోకర్స్. ✆ 92471 69121, 90308 39364.

డైరెక్ట్ NH-16 ఫేసింగ్ అప్రూవ్డ్ ప్లాట్లు భోగాపురం దగ్గరలో 200 గజాలు 90% బ్యాంక్ లోన్, వెంటనే ఇల్లు కట్టుకొనుటకు లభించును. గజం రూ. 13,999/- మాత్రమే. (నెలలోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి 1 లక్ష నగదు ఇవ్వబడును.) ఫోన్. 9347353716.

EENADU for Advertisement Contact: 8008597607

TO LET

ద్రాక్షారామ మెయిన్‌రోడ్‌లో 1550 Sq.Feet కమర్షియల్ బిల్డింగ్ జనరేటర్‌తో అద్దెకు కలదు మరియు 2 BHK East Facing & North Facing Flats అద్దెకు కలవు. ✆ 93469 09242, 63009 69126.

రాజమండ్రి బొమ్మూరు 3వ అంతస్తులో 2 BHK ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ అద్దెకు కలదు. ITC మరియు సత్యసాయి గురుకుల పాఠశాల సమీపంలో. Cont: 93469 09242, 63009 69126.

JOBS

SITE ENGINEER Required for a 25 year old reputed Construction Company. Candidate having B.Tech Civil/ M.Tech with 3 yrs Experience to work at Kakinada. Cell: 75697 25050.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96402 58899, 96404 68899.

శ్యామల డ్రైఫ్రూట్స్ కాకినాడలో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ కావలెను. ఆసక్తిగలవారు 10 am to 4 pm లోగా సంప్రదించగలరు. సెల్: 93472 29196.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-30 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు వినతి

దానవాయిపేట: నగరంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోరారు. ఆ మేరకు సబ్ కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేయాలని కోరుతూ సొసైటీ సభ్యులు మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో ఎం.సుజాతకు వినతిపత్రం అందజేశారు. సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్నాలకోట వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిముక్కల అనంతరావులు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలకు వ్యయప్రయాసలు తప్పుతాయన్నారు.

సినిమాలు

దానవాయిపేట: శ్యామల: వేట్టయన్, ఊర్వశి: సత్యం సుందరం, సూర్యాప్యాలస్: ఇద్దరు, రాజా: మార్టిన్, కుమారి, అప్సర: దేవర, అశోక్: విశ్వం, స్వామి: స్వాగ్, అనుశ్రీ: జనక అయితే గనక, సూర్యమినీ: జిగ్రా, శివజ్యోతి: మార్టిన్, రంభ: రాధే కృష్ణ, మానాన్న సూపర్ హీరో(రెండేసి ఆటలు), మేనక: కల్లు కాంపౌండ్, మార్టిన్(రెండేసి ఆటలు), వీఎస్ మహల్: వేట్టయన్, విశ్వం(రెండేసి ఆటలు).

పీఎఫ్ సొమ్ము ఇప్పించాలని వినతి

శ్యామలాసెంటర్: నగరపాలక సంస్థ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనం చేయటంతో పీఎఫ్ ఖాతాల్లోని మొత్తం నగదు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ కమిషనర్ కేతన్ గర్గ్‌కు ఏపీటీఎఫ్ సభ్యులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో కొందరు ఉపాధ్యాయులు 75 శాతం పీఎఫ్ సొమ్ము తీసుకున్నారని, మిగిలిన 25 శాతం సొమ్ము వచ్చేలా చూడాలని కోరారు.



ఓటు నమోదుకు సహాయ కేంద్రం

దానవాయిపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలని తెదేపా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు రాచపల్లి ప్రసాద్ కోరారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు జిల్లా కోర్టు సమీపంలో హెల్ప్ డెస్క్‌ను మంగళవారం ఏర్పాటు చేశారు. పలువురికి ఫారం-18 అందజేశారు. కార్యక్రమంలో సెల్ కార్యదర్శి కె.కనక లింగేశ్వరరావు, తెదేపా నగర లీగల్ సెల్ అధ్యక్షుడు నామా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మహిళా రక్షక్ బృందానికి ప్రశంస



దానవాయిపేట: మహిళా రక్షక్ బృందంతో సత్ఫలితాలు వస్తున్నాయని ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళ రక్షక్ బృందం ఎస్సై, సిబ్బందిని మంగళవారం అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

రూ.10 నాణేల పంపిణీ

టి.నగర్: బ్యాంకు ఆఫ్ బరోడా నగర కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం దానవాయిపేటలో రూ.80 వేలు విలువైన రూ.10 నాణేల పంపిణీ చేపట్టారు. బ్యాంకు ఏజీఎం రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ రూ.10 నాణేలు చట్టబద్ధమైనవని, వీటిని ప్రజలు రోజు వారీ లావాదేవీలకు వినియోగించాలని ఆయన కోరారు.



విక్రయించినా.. వినియోగించినా చర్యలే

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నియంత్రణకు అడుగులు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

ప్రమాణాలకు విరుద్ధంగా వినియోగించే.. విక్రయించే ప్లాస్టిక్‌ను నగరంలో నిషేధించారు. రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని దీన్ని పక్కాగా అమలు చేయాలని నగరపాలక సంస్థ యంత్రాంగం అడుగులు వేస్తోంది. హోటళ్లు, షాపింగ్ మాల్స్, చిన్న చిన్న దుకాణాల్లో సైతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కమిషనర్ కేతన్ గర్గ్ ఆదేశాలు జారీచేశారు. ఇందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గతంలోనూ ఈ విషయంలో పలు చర్యలు తీసుకున్నా వివిధ కారణాలతో పూర్తిస్థాయి కట్టడి జరగలేదు. ఈసారైనా అడుకట్ట పడాలని నగరవాసులు కోరుతున్నారు.

గతంలో 2015 పుష్కరాల వేళ నగరంలో ప్లాస్టిక్ నిషేధం ప్రకటించారు. అప్పటి పుష్కరాల ప్రత్యేక కలెక్టర్ అరుణ్‌కుమార్, సబ్‌కలెక్టర్ విజయ్‌రామరాజు నేతృత్వంలో చర్యలు చేపట్టారు. గోదావరి నదీ ప్రక్షాళనలో భాగంగా ప్లాస్టిక్ నిషేధించాలని ఆదేశించడంతో నాటి అధికారులు చర్యలు చేపట్టారు. కమిషనర్‌గా విజయ్‌రామరాజు బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెండేళ్లు కచ్చితంగా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను అడ్డుకున్నారు. కరోనాతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. వైకాపా ప్రభుత్వంలో నిషేధాన్ని పక్కన పెట్టేశారు.



ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు

మూలాలపై దృష్టి సారిస్తేనే..

ఉభయ గోదావరి జిల్లాలకు ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్న నగరంలో ప్లాస్టిక్ అమ్మకాలకు సంబంధించి హోల్‌సేల్ వ్యాపారమంతా సాగుతోంది. జిల్లాలో అన్ని దుకాణాలకు ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేటులు, ప్రధానంగా కవర్లు అమ్మకాలు ఇక్కడ నుంచే వెళతాయి. గతంలో కార్పొరేషన్‌లో ఓ మహిళా అధికారి ఎస్వీజీ మార్కెట్‌పై దాడిచేసి ఏకకాలంలో పది టన్నుల ప్లాస్టిక్ వస్తువులు సీజ్ చేశారు. ఏకంగా మూడు లారీల్లో వాటిని తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పట్లో వైకాపా రాజకీయ పలుకుబడితో ఆమెను తప్పించారు. ఈసారి నిషేధం పక్కాగా అమలు చేయాలంటే అమ్మకాలపైనే దృష్టి పెట్టాలి. ఎస్వీజీ మార్కెట్‌తో పాటు మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, జెండాపంజా రోడ్డు తదితర వ్యాపార కూడళ్లలో నెలకు రూ.2 కోట్లు వరకూ ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

రెండు ప్రత్యేక బృందాలు

నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు అడ్డుకునేందుకు షీ టీమ్‌లు ఏర్పాటు చేశారు. నగరపాలక సంస్థ ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆల్ఫా, బీటా బృందాలుగా విభజించారు. ఆల్ఫా బృందానికి ఒకటి నుంచి 25, బీటా బృందానికి 25 నుంచి 50 డివిజన్లను కేటాయించారు. ఈ బృందాల్లో ఆయా సచివాలయాల విభాగాల ఉద్యోగులను నియమించారు. డివిజన్లలో చిన్న హోటళ్లు, బడ్డీ దుకాణాలతోపాటు వ్యాపార సంస్థలపైనా ప్రతి నిత్యం తనిఖీలు జరుగుతాయి. కల్యాణ మండపాలు, ఫంక్షన్‌హాల్లోనూ నిషేధిత ప్లాస్టిక్ వినియోగించినా భారీ అపరాధ రుసుం విధించనున్నారు. ఇప్పటి వరకూ రూ.1,00,250 అపరాధ రుసుం రూపంలో ఈ బృందాలు వసూలు చేశాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: కోటిలింగాలపేట కుసుమ నాగన్న వీధిలో ఉన్న ఖాళీ స్థలంలో చెత్తను తీసుకొచ్చి వేసేస్తున్నారు. దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నాం. - సత్యనారాయణ

సమస్య: త్యాగరాజనగర్‌లో చెత్తను వీధుల్లో కుప్పలుగా వేసేస్తున్నారు. - ప్రకాష్

సమాధానం: సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. - ఎంహెచ్‌ఓ వినూత్న

సమస్య: గాదాలమ్మనగర్‌లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. - నవీన్

సమాధానం: సిబ్బందిని పంపి, బాగు చేయిస్తాం. - భ్రమరాంబికా దేవి, ఎలక్ట్రికల్ ఏఈ

- న్యూస్‌టుడే, టి.నగర్

సమస్యలపై సంప్రదించాల్సిన నంబర్లు

83282 39927, 80089 02897

పుస్తక పఠనంతో జ్ఞానసముపార్జన

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం సముపార్జించవచ్చని ప్రగతి పాఠశాల డైరెక్టర్ పూర్ణ చంద్రరావు అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాలలో మంగళవారం వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటివి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీల్లో 10వ తరగతి విద్యార్థి ఎస్.చారుకేశ్‌రాం, 8వ తరగతి విద్యార్థిని కె.జ్యోత్స్న సుందరి, 9వ తరగతి విద్యార్థిని వై.రమ్యశ్రీత మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను విజేతలకు ప్రిన్సిపల్ ఎ.నిర్మల, డీన్ సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ అందించారు. న్యాయనిర్ణేతలుగా మార్గరేట్ బెన్నీ, పీఎస్‌వీకే శర్మ వ్యవహరించారు.



వ్యాసరచన పోటీలో ప్రగతి పాఠశాల విద్యార్థులు



విజేతలతో ప్రిన్సిపల్ నిర్మల, డీన్ సయ్యద్ రెహ్మాన్



నాదస్వర కళాకారుడికి పురస్కారం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: అఖిల భారత తెలుగు సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నగరానికి చెందిన నాదస్వర కళాకారుడు తోసంగి మణికంఠ కుమార్‌కు ఆంధ్రరత్న పురస్కారం అందజేశారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, కన్నడ నటి పంకజ చేతుల మీదుగా పురస్కారం అందించారని మణికంఠ కుమార్ తెలిపారు.

బాధితులకు బాలల సాయం: టి.నగర్: వరద బాధితుల సహాయార్థం సంజీవయ్యనగర్‌కు చెందిన బాలాజీ విద్యానికేతన్ విద్యార్థులు సేకరించిన రూ.20 వేల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు అందజేశారు. మున్సిపల్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఒకేషనల్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు సేకరించిన రూ.10 వేలు చెక్కును ఎమ్మెల్యేకు అందజేశారు.

ప్రాంగణంలో పిచ్చిమొక్కల తొలగింపు

ఏవీఏ రోడ్డు: స్థానిక 27వ వార్డు కృష్ణారావు పేటకు ఆనుకుని ఉన్న వి.టి.జూనియర్ కళాశాల ప్రహరీ గోడ కొద్దిభాగం అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. గోడ పునః నిర్మాణానికి నోచుకోక కళాశాల ప్రాంగణంలో తుప్పలు అడవిలా పెరిగి పాములతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నెల 1న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వద్ద స్థానికులు సమస్య ఏకరవు పెట్టారు... గోడ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయమని అధికారులకు సూచించారు. కళాశాల ప్రాంగణంలో తుప్పలను తొలగించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంగళవారం వి.టి.కళాశాల ప్రాంగణంలో ఉన్న తుప్పలు, పిచ్చిమొక్కలను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ధనరాజ్, శ్రీనివాస్, శానిటరీ మేస్త్రి వెంకట రమణలు సిబ్బందితో కలిసి తొలగించే పనులు ప్రారంభించారు.



తుప్పలను తొలగిస్తున్న కార్మికులు

ఆటో ఢీకొని గాయాలు

రాజమహేంద్రవరం నేరవార్తలు: మేదరపేటకు చెందిన పల్లి సుభాష్ మంగళవారం ఆల్కాట్‌తోట గోదావరి గట్టుపై ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆటో ఢీకొంది. ఆ ప్రమాదంలో అతడి తలకు గాయం కావడంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి వర్గాలు రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చాయి.

వాహనం అదుపుతప్పి..

నారాయణపురం ప్రాంతానికి చెందిన ఎం.నాగేంద్రరాజు సోమవారం రాత్రి సువిశేషపురం రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో నగరంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి వర్గాలు మూడో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చాయి.

ఉల్లి కష్టాలు ఇంకెన్నాళ్లు?

న్యూస్‌టుడే, దేవీచౌక్(రాజమహేంద్రవరం)

రెండు నెలలుగా ఉల్లి ధర దిగిరావడం లేదు. రైతు బజార్లలో హాఫ్ సెంచరీ దగ్గరే ఉన్నాయి. బహిరంగ మార్కెట్‌లో ధర సరేసరి. దీంతో వినియోగదారులకు కష్టాలు తప్పడం లేదు.

మహారాష్ట్రలో పాత నిల్వలు అయిపోవడం, కొత్తపంట అందుబాటులోకి రాకపోవడం, తమిళనాడు, కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు పంట దెబ్బతినడంతో డిమాండ్ భారీగా పెరిగింది. ధర తక్కువగా ఉన్నపుడు రాజమహేంద్రవరం టోకు మార్కెట్‌కు 8 నుంచి 10 లారీల వరకు వచ్చేవి. గత కొద్ది రోజుల నుంచి రెండు, మూడు లారీలు మాత్రమే వస్తున్నాయి. నగరంలో ఉల్లి టోకు వ్యాపారులు 12 మంది వరకు ఉండగా ధర ఎక్కువగా ఉండటంతో ఒకరిద్దరు మాత్రమే తెప్పిస్తున్నారు. దీంతో సరుకు దొరకడం కష్టంగా మారింది. కొన్ని రైతుబజార్లలో మధ్యాహ్నానికే సరకు అందుబాటులో లేకుండా పోతోంది.

ఇదీ పరిస్థితి

రైతుబజార్లలో గత నెల ప్రారంభంలో కేజీ రూ.47 ఉన్న ధర క్రమంగా పెరిగి రూ.50కు చేరింది. నాటి నుంచి అదే ధర వద్ద స్థిరపడింది. బహిరంగ మార్కెట్లో కేజీ రూ.70 నుంచి రూ.80 వరకు విక్రయిస్తున్నారు. కర్నూలు రకం కేజీ రూ.34 ఉన్నప్పటికీ వీటిని కొనేందుకు వినియోగదారులు ఆసక్తి చూపడం లేదు. దీంతో రైతుబజార్లలోని డ్వాక్రా సభ్యులు కూడా వీటిని తేవడం లేదు. షోలాపూర్ రకం ఇప్పుడిప్పుడే అందుబాటులోకి వస్తున్నాయని, దీపావళి తర్వాత ధరలు తగ్గుముఖం పడతాయని టోకు వ్యాపారులు పేర్కొంటున్నారు.

గత ఏడాదీ ఇలానే..

గత ఏడాది అక్టోబరులో సైతం ధరలు ఇలానే పెరిగాయి. రాజమహేంద్రవరం నగరంలో మొత్తం ఎనిమిది రైతుబజార్లు ఉండగా ధర తక్కువగా ఉన్నప్పుడు ఆల్కాట్‌తోట, మార్కెట్ యార్డు మినహా మిగతా వాటికి రోజుకు ఒక్కో బజారుకు రెండు నుంచి మూడు టన్నులు అవసరమవుతాయి.



రైతుబజారులో విక్రయాలు(పాతచిత్రం)

దీపావళి తర్వాత తగ్గుముఖం

వర్షాలు, వరదల వల్ల మహారాష్ట్రలో పంట దెబ్బతిని అక్కడే సరకు నిల్వలు లేవు. ఉన్నతస్థాయిలో కొందామన్నా దొరకడం లేదు. ప్రస్తుతం షోలాపూర్ రకం అందుబాటులోకి వచ్చింది. రైతుబజార్లలో కేజీ రూ.34 నాణ్యమైన ఉల్లి అందుబాటులో ఉంది. దీపావళి వెళ్లే వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుంది. తర్వాత తగ్గుముఖం పడుతుందని వ్యాపారులు చెబుతున్నారు.

- సునీల్ వినయ్, జిల్లా మార్కెటింగ్ అధికారి

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

యూ.ఎం.ఎఫ్.బి దానవాయిపేట బ్రాంచి 46-7-17, జెట్టి ఛాంబర్స్, మెయిన్ రోడ్, దానవాయిపేట, రాజమండ్రి

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1) శ్రీ కాళ్లకూరి అమరేష్ తండ్రి: రామ కృష్ణ రావు,** డి.నెం. 7-22-11, శంకరం ఎన్‌క్లేవ్, యఫ్ యఫ్ -3, టి.నగర్, త్యాగరాజు సమితి దగ్గర, రాజమండ్రి- 533101. **కో-అప్లికెంట్: 2) శ్రీ కాళ్లకూరి రామ కృష్ణ రావు తండ్రి: రామారావు**, డి.నెం. 7-22-11, శంకరం ఎన్‌క్లేవ్, యఫ్ యఫ్ -3, టి.నగర్, త్యాగరాజు సమితి దగ్గర, రాజమండ్రి- 533101. వారు చెల్లించవలిసిన బకాయిమొత్తం **రూ.6,78,189.73/- (అక్షరాల ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట ఎనభై తొమ్మిది రూపాయలు డెబ్బై మూడు పైసలు మాత్రమే)** మరియు పునరుద్ధరించబడని వడ్డీ సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.29.06.2024** న **డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

ఋణగ్రహీత మరియు హామీదారులు సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.18.10.2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెక్షన్ 13(8) చట్టం ప్రకారము ఋణగ్రహీత మరియు హామీదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారును మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా బకాయిమొత్తం **రూ.6,78,189.73/-** (అక్షరాల ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట ఎనభై తొమ్మిది రూపాయలు డెబ్బై మూడు పైసలు మాత్రమే) వడ్డీ మొ॥ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

తనఖావుంచిన ఆస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి డిఆర్ఎల్, రాజమండ్రి అర్బన్ మండలం, రాజమండ్రి, గుండువారి స్ట్రీట్, డి.నెం.9-25-12, టియస్ నెం. 468, ఆర్ యస్ నెం.3లో **శ్రీ కాళ్లకూరి రామ కృష్ణ రావు** గారి చెందిన 249.99 చ॥గ॥ విస్తీర్ణంగల స్థలము మరియు దానిలో నిర్మించబడిన అన్ని నిర్మాణాలతో కలుపుకొని మొత్తనికి **హద్దులు: తూర్పు** : భవనము మరియు మార్గము, **పడమర** : భవనము, **ఉత్తరం** : భవనము, **దక్షిణం** : సి సి రోడ్డు.

ప్రదేశం : రాజమండ్రి
తేది : 18.10.2024

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

K.R. ఫ్రూట్స్ జ్యూస్ వారి నూతన ప్రారంభోత్సవం

K.R. బిర్యాని A/c

ది. 23-10-2024 బుధవారం ఉదయం 11 గంటలకు

రాజమహేంద్రవరం మెయిన్‌రోడ్, అక్కతి ప్రక్క వీధి, జగదీశ్వరి రెసిడెన్సీ (పాత మేడూరి) ఆవరణలో ప్రారంభిస్తున్న శుభసందర్భంగా మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాగతం పలుకుతూ...

ఇట్లు: మీ.. కనకాల రాజా

సెల్: 98493 32377, 62817 94924

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంస

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచి పలువురు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది ఆదర్శంగా నిలిచారు. వీరికి మంగళవారం రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో వద్ద డీఎం ఎస్.కె.షబ్నం చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందించారు. గత నెలలో అత్యధిక కేఎంపీఎల్ తీసుకొచ్చి సంస్థకు ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు సి.హెచ్.ఎన్.రావు, జి.ఎ.రావు, బి.ఎల్.రావు, కె.శ్రీనివాస్, టికెట్ సర్వీసు ద్వారా అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్లు సి.హెచ్.వి.పి.బాబు, ఎస్.ఆర్.రాజేశ్వరి, కె.ఎం.రావు, ఎం.వీరలక్ష్మి, ఉత్తమ పనితీరు చూపిన గ్యారేజీ సిబ్బంది ఎస్.సూర్య, పి.ఎస్.నారాయణ ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) అజయ్‌బాబు, అసిస్టెంట్ ఇంజినీర్(మెకానికల్) నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందుకున్న సిబ్బందితో డీఎం షబ్నం, తదితరులు



ప్రతిజ్ఞ చేస్తున్న శివరామసుబ్రహ్మణ్యం, క్లబ్ ప్రతినిధులు

వాసవీక్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం

కంబాలచెరువు(కాతేరు), న్యూస్‌టుడే: వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజానికి స్ఫూర్తిమంతమైన సేవలందుతున్నాయని ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్ శివరామసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కాతేరులోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం వాసవీక్లబ్ జిల్లా వీ215వీ ఆధ్వర్యంలో డిస్కాన్-2024 కార్యక్రమాన్ని క్లబ్ గవర్నర్ కేవీపీఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 దేశాల్లో 1,500కు పైగా క్లబ్‌లతో లక్ష మంది సభ్యులతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం జాతీయ పతాకం, వాసవీ పతాకాలను ఆవిష్కరించారు. క్లబ్ జిల్లా నూతన గవర్నర్‌గా ఎన్నికైన యెండూరి రాఘవకుమారికి బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ రవిచంద్రన్, కాన్ఫరెన్సు ఛైర్మన్ బోడా సాయి సూర్యప్రకాష్, ప్రతినిధులు గ్రంధి సురేష్, కె.నాగప్రశాంత్, జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి రాకతో ప్రజల జీవితాల్లో వెలుగు

టి.నగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల జీవితాల్లో వెలుగులు వచ్చాయని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. 29వ డివిజన్ కొత్తపేట రైల్వే గేటు సమీపంలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రక్రియ జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్‌లో ప్రతి సమస్యను పరిశీలించి, పరిష్కరించే వరకు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

ఇచ్ఛాపురానికి కొత్త బస్సు ప్రారంభం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో వద్ద రాజమహేంద్రవరం-ఇచ్ఛాపురం రూట్‌లో కేటాయించిన కొత్త బస్సును ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ వ్యవస్థ అంటే ఒక నమ్మకమన్నారు. కూటమి ప్రభుత్వం హామీ మేరకు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డీపీటీవో షర్మిలాఅశోక, అసిస్టెంట్ డిపో మేనేజర్(ట్రాఫిక్) అజయ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీ కటారి సూర్యరమేష్ గారు
జననం: 19-05-1952 మరణం: 13-10-2024

కటారి గ్రూప్ అధినేత కీ॥శే॥ శ్రీ కటారి సూర్యరమేష్ గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

A.P. సిరామిక్స్ & రిఫ్రాక్టరీ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్, తూ॥గో॥జిల్లా

జార్జ్ సిరామిక్స్ ఇండస్ట్రీస్ - ప్రొ: A.జార్జ్‌బాబు, రాజమండ్రి, సెల్: 98488 57577
పైనీర్ సిరామిక్స్ - ప్రొ: N.వెంకటేశ్వరరావు, ధవళేశ్వరం, సెల్: 93902 75116
పద్మా ఇండస్ట్రీస్ (సిరామిక్స్) - ప్రొ: K.శ్రీనివాసరావు, K.కృష్ణశంకర్, జగ్గంపేట, సెల్: 94401 79770
బాలకృష్ణ సిరామిక్స్ / జయరామ్ సిరామిక్స్
సాయి-శర్వాణి ఇండస్ట్రీస్ - ప్రొ: K.బలరామ్, రాజవోలు, సెల్: 93979 06549
మార్ని వాసుదేవ్ - పల్లవి ఇండస్ట్రీస్, రాజమండ్రి, సెల్: 99899 37170
శ్రీ వెంకట పద్మజ సిరామిక్స్ - ప్రొ: అల్లపల్లి పురుషోత్తం, రాజమండ్రి, సెల్: 94944 89487
శ్రీ రవి సిరామిక్ ఇండస్ట్రీస్ - మోరంపూడి, రాజమండ్రి, సెల్: 98852 83841
విజయగాయత్రి మినరల్స్ - ప్రొ: S.సీతారామరాజు, బొమ్మూరు, సెల్: 94401 48211
కోల్ సప్లయర్స్ - ప్రొ: L.శివరామకృష్ణ, కాతేరు, సెల్: 90101 61115
ఉషా రిఫ్రాక్టరీస్ - మే॥పా॥ పైడా శంకర్రావు, పెద్దాపురం, సెల్: 97051 99909
బొప్పుడి రిఫ్రాక్టరీస్ ప్రై॥ లి॥ - మే॥డై॥ D.V.V.రమణరెడ్డి, రామవరం, జగ్గంపేట, సెల్: 95056 60809
బొప్పన బ్రహ్మాజీరావు (ల్యాండ్‌లార్డ్) - ప్రెసిడెంట్: శ్రీ స్వామి వివేకానంద సేవా భారతి ట్రస్ట్, రాజమండ్రి, సెల్: 98481 87368
శ్రీ వెంకట గాయత్రి ఇండస్ట్రీస్ - ప్రొ: R.నారాయణమూర్తి, పుణ్యక్షేత్రం, సెల్: 95338 97779
వీరాంజనేయ సిరామిక్స్ - ప్రొ: కందుల ప్రసాద్ కుమార్, మోరంపూడి, రాజమండ్రి, సెల్: 98483 38441
దుర్గా సిరామిక్స్ - ప్రొ: A.నాగ సుబ్రహ్మణ్యం, సెల్: 99494 02221
సుధారాణి సిరామిక్స్ & రిఫ్రాక్టరీస్ - ప్రొ: P.సుబ్రహ్మణ్యేశ్వరరావు (బాబు), పుణ్యక్షేత్రం, సెల్: 93944 08899
హీట్ ఫ్లో ఇంజినీరింగ్ సిరామిక్స్ - ప్రొ: P.భాగ్యారావు, పుణ్యక్షేత్రం, సెల్: 94901 86491
తిరుమలేశ సిరామిక్స్ - శీమకుర్తి రామప్రసాద్, శీమకుర్తి పాపారావు, జగ్గంపేట, సెల్: 98481 62115
పద్మ సిరామిక్స్ & రిఫ్రాక్టరీస్ - ప్రొ: C.శ్రీనివాస్, ధవళేశ్వరం, సెల్: 92466 54245
N.ADHAM - సాయిరాం అకౌంటింగ్ హోమ్, రాజమండ్రి, సెల్: 98493 95015
SRK సిరామిక్స్ & రిఫ్రాక్టరీస్ - ప్రొ: డా॥ కళ్యాణ్ చక్రవర్తి, S/o గొర్రిపాటి అప్పలరాజు (లేటు) రాజమండ్రి, సెల్: 99498 46000

విద్యాలయాల చెంత చెత్త కుంపటి



చున్నీలాల్ జాజు మున్సిపల్ పాఠశాల ఎదుట..

నగరంలో ఏ రోజుకారోజు చెత్త తరలింపు జరగక విద్యార్థులకూ వెతలు తప్పడం లేదు. వై-జంక్షన్ వద్ద చున్నీలాల్ జాజు మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఆ పక్కనే జాంపేట బీసీ మహిళల వసతి గృహం ముందు చెత్త కుప్పలు దర్శన మిస్తున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ వాహనాలు నిలిచిపోవడంతో సేకరణ భారంగా మారుతోంది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న వాహనాలతో అత్యవసర విభాగాల్లో చెత్తను తరలించాల్సిన అవసరం ఉంది. లేదంటే వర్షాలకు చెత్త కుళ్లి వ్యాధులు విజృంభించే ప్రమాదముంది.

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ



జాంపేట బీసీ మహిళల వసతి గృహం వద్ద..

అశ్రునివాళి



కీ॥శే॥ శ్రీ కటారి సూర్యరమేష్ గారు
రాజమహేంద్రవరం

మాకు అత్యంత ఆత్మీయులు, సన్నిహితులు అయిన కీ॥శే॥ శ్రీ కటారి సూర్యరమేష్ గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

SRK సిరామిక్స్ & రిఫ్రాక్టరీస్
ప్రొ: డా॥ గొర్రిపాటి కళ్యాణచక్రవర్తి
S/o గొర్రిపాటి అప్పలరాజు (లేటు)
రాజమండ్రి.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ధవళేశ్వరం: పుట్ పెట్రోలింగ్‌లో భాగంగా స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న దుకాణదారులకు సీఐ గణేష్ ట్రాఫిక్ నిబంధనల మీద అవగాహన కల్పించారు. నేరాలు జరిగే ప్రాంతాలలో, నిర్మానుష్య ప్రదేశాలలో మద్యం తాగిన వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎస్సై క్రాంతికుమార్ పాల్గొన్నారు.

సినిమాలు

దానవాయిపేట, న్యూస్‌టుడే: శ్యామల: వేట్టయన్, ఊర్వశి: సత్యం సుందరం, సూర్యప్యాలెస్: ఇద్దరు, రాజా: మార్టిన్, కుమారి, అప్సర: దేవర, అశోక్: విశ్వం, స్వామి: స్వామి: మార్టిన్, అనుశ్రీ: జనక అయితే గనక, సూర్యమినీ: జిగ్రా, శివజ్యోతి: మార్టిన్, రంభ: రాధే కృష్ణ, మానస: సూపర్ హీరో(రెండేసి ఆటలు), మేనక: కల్లు కంపౌండ్, మార్టిన్ (రెండేసి ఆటలు), వీఎస్ మహల్(నామవరం): వేట్టయన్, విశ్వం (రెండేసి ఆటలు).

బధిరులకు ఉచితంగా వినికిడి యంత్రాలు

బిక్కవోలు: బధిరులకు వినికిడి యంత్రాలు ఉచితంగా ఇవ్వనున్నట్లు కొంకుదురు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసరు విజయలక్ష్మి తెలిపారు. దీనదయాళ్ శ్రవణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేస్తారని తెలిపారు. ఈనెల 28న రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో ఈకార్యక్రమం ఏర్పాటు చేశామని.. అవసరార్థులు ఆధార్‌కార్డు జిరాక్సు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, తెల్ల రేషన్ కార్డు నకలుతో పాటు.. చెవి, ముక్కు, గొంతు వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్, ప్రభుత్వ వైద్యుడి నుంచి బధిరునిగా గుర్తింపు పొందిన ధ్రువపత్రం తీసుకు రావాలని ఆమె సూచించారు.

మిల్లర్లు సిద్ధంగా ఉండాలి

కోరుకొండ, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాలు త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో మిల్లర్లు సిద్ధంగా ఉండాలని ఆర్డీవో కృష్ణ నాయక్ సూచించారు. కోరుకొండ మండలంలోని కాపవరంలోని మూడు రైస్ మిల్లులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని, గోనె సంచుల కొరత లేకుండా చూడాలని మిల్లర్లకు సూచించారు. బ్యాంకు గ్యారంటీ చెల్లింపు త్వరగా జరిగేలా చూడాలన్నారు. రేషన్ దుకాణాల నుంచి బియ్యం రావడంపై ఆరా తీశారు. ధాన్యం కొనుగోలుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఆర్డీవో వెంట తహసీల్దారు సుస్వాగతం తదితరులు ఉన్నారు.



రైసు మిల్లును తనిఖీ చేస్తున్న ఆర్డీవో కృష్ణ నాయక్

కార్యదర్శులకు వీడ్కోలు సన్మానం

రాజానగరం, న్యూస్‌టుడే: మండలం నుంచి ఇతర మండలాలకు బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులకు రాజానగరంలో మంగళవారం ఎంపీడీఓ జె.ఎ.ఝాన్సీ ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులను సన్మానించిన దృశ్యం

సాలె గూళ్లు.. ఏమిటీ పగుళ్లు..!

కాటన్ మ్యూజియం దుస్థితి

న్యూస్‌టుడే, ధవళేశ్వరం

కాటన్ మ్యూజియం.. నాటి కాటన్ మహాశయుడు నిర్మించిన ఆనకట్ట విశేషాలను పొందుపరచిన విజ్ఞాన గ్రంథం. అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 1988లో ఈ కాటన్ మ్యూజియం ప్రారంభించారు. అందులో ఆనకట్ట నిర్మాణంలో వినియోగించిన పనిముట్లు, యంత్ర పరికరాలు.. ఇతర ప్రాజెక్టుల నమూనాలు ఇక్కడ పొందుపరిచారు. చారిత్రక ప్రాధాన్యమున్న ఈ ప్రదర్శనశాల నేడు నిధుల కొరతతో నిర్వహణ భారమై మసకబారుతూ ప్రశ్నార్థకంగా మారింది. గతంలో నిత్యం సందర్శకులతో కళకళలాడిన ఈ కేంద్రం.. ఇప్పుడు అరకొరగా సందర్శకులతో కనిపిస్తోంది. మ్యూజియం లోపల పొందుపరచిన కొన్ని నమూనాలు విరిగిపోయి కళావిహీనంగా మారాయి.



కాటన్‌మ్యూజియం ముఖద్వారం



ఊడిపోయిన సీలింగ్

● **పార్కులో విరిగిన ఆటవస్తువులు:** పార్కులో చిన్నారులు ఆడుకొనేందుకు ఏర్పాటుచేసిన ఉయ్యాలలు, జారుడు బల్లలు, ఇతర ఆట వస్తువులు తుప్పుపట్టి విరిగిపోయి మూలకు చేరాయి. పార్కు అంతా తుప్పలతో నిండిపోయింది. ఎటునుంచి ఏ పాము వస్తుందోనని సందర్శకులు భయపడుతున్నారు. కూర్చునేందుకు వేసిన సిమెంటు బెంచీలు చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి అడవిని తలపిస్తోందని సందర్శకులు చెబుతున్నారు.



మ్యూజియం పార్కులో విరిగిన ఆటవస్తువులు

● **తుప్పు పట్టిన యంత్రాలు:** ఆనకట్ట నిర్మాణ సమయంలో ఉపయోగించిన యంత్రాలు నిర్వహణలేక తుప్పుపట్టాయి. కొన్ని భాగాలు ఊడిపోయాయి. పార్కులో ఏర్పాటుచేసిన కాటన్ బ్యారేజీ నమూనాపై పగుళ్లు ఏర్పడి దుమ్ము, ధూళితో నిండిపోయింది. బ్యారేజీ నమూనా కొంతమేర ధ్వంసమైంది.

● **పనిచేయని ఫౌంటెన్:** మ్యూజియం ఆవరణలో ఏర్పాటుచేసిన ఫౌంటెన్ గతంలో పనిచేసేది. సందర్శకులు దీని దగ్గర సమయం గడిపేవారు. కొన్నేళ్లుగా మోటారు పనిచేయకపోవడంతో మూలకు చేరింది. సిబ్బంది కొరతతో మ్యూజియంలో నిర్వహణ పనులు సరిగాలో జరగడంలేదు.

● **కోతులబెడద:** సందర్శకులపై మ్యూజియం వద్ద ఉన్న కోతుల గుంపులు దాడులు చేస్తున్నాయి. లోపల కొన్ని గదుల్లో ఫ్యాన్లు తిరగక ఉక్కపోతతో సతమతమవుతున్నారు. పైకప్పు పెంకులు ఊడిపోయి వర్షపు నీరు లీకవుతోంది. దాంతో గోడలపై పొందుపరచిన ఆనకట్ట నిర్మాణం నాటి చిత్రాలు పాడవుతున్నాయి. మొదటి అంతస్తులో కిటికీల తలుపులు విరిగిపోగా.. సీలింగ్ ఊడిపోయింది. సిబ్బంది కొరత కూడా తీవ్రంగా వేధిస్తోంది.

ప్రతిపాదనలు పంపాం

మ్యూజియం అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. రాగానే మరమ్మతులు చేపడతాం. కోతుల బెడద గురించి అటవీశాఖ అధికారులకు తెలియజేశాం. సిబ్బంది కొరత కారణంగా మ్యూజియంలో నిర్వహణ పనులకు ఆటంకం కలుగుతోంది. పిచ్చిమొక్కలు, తుప్పలు వెంటనే తొలగిస్తాం. - అద్దంకి సాయిరాం, జలవనరులశాఖ ఏఈ

ప్రాథమిక స్థాయిలో 1, 2 తరగతులు ఎంతో కీలకం

డీఈవో వాసుదేవరావు

కొండగుంటూరు (రాజానగరం): ప్రాథమిక స్థాయిలో విద్యార్థికి 1, 2 తరగతులు ఎంతో కీలకమని.. పునాది అభ్యసనం ఆసక్తికరమైన తరగతి గది ద్వారానే సాధ్యమవుతుందని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు అన్నారు. రాజానగరం మండలంలోని కొండగుంటూరు సత్యసాయి పరిమళ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ పునశ్చరణ శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ వాసుదేవరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చిన్నారులతో మమేకమై బోధించాలన్నారు. కొందరు ఉపాధ్యాయులు పప్పెట్ మాస్కులు ధరించి పాల్గొనడం అభినందనీయమన్నారు. ఏఎంవోలు గౌరీశంకర్, రామారెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



పప్పెట్ షో గురించి వివరిస్తున్న వాసుదేవరావు

ఉద్యోగమేళాలో 37 మందికి ఉపాధి

రాజానగరం, న్యూస్‌టుడే: సరైన విద్యార్హతలతో, తగిన నైపుణ్యాలను ప్రదర్శిస్తూ.. ఉద్యోగమేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జేఏ ఝాన్సీ, ఏడీ ఎస్‌డీఓ పెరుమాళ్‌రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రాజానగరంలోని స్కిల్‌హబ్ నందు మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నిరుద్యోగ యువతతో వారు మాట్లాడారు. ఈ మేళాలలో మూడు సంస్థలు పాల్గొనగా.. ఇంటర్వ్యూలకు 69 మంది హాజరయ్యారు. వారిలో 37 మందికి ఉద్యోగావకాశాలు లభించాయని స్కిల్ హబ్ సమన్వయకర్త గణేష్ తెలిపారు. కార్యక్రమంలో జేఈ రవి తదితరులు పాల్గొన్నారు.




నిరుద్యోగ యువతను ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

పల్లె పండగతో అభివృద్ధి: గోరంట్ల

బొమ్మూరు, కడియం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పల్లెలు అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. పల్లెపండగ కార్యక్రమం బొమ్మూరులోని వడ్డేవీరభద్రనగర్‌లో మంగళవారం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే రోడ్ల నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోరంట్ల మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని నాశనం చేసి వెళ్లిపోయారన్నారు. తహసీల్దారు సూర్యకుమార్, తెదేపా మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, నాయకులు కామిని ప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

✦ **మద్యం దుకాణంపై ఫిర్యాదు:** బొమ్మూరు చెరువుగట్టున నివాసాల దగ్గర ఉన్న మద్యం దుకాణం తీసివేయాలని కోరుతూ బొమ్మూరు కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఐదేళ్లుగా మందుబాబులు వల్ల ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఎక్సైజ్ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

✦ రాజవోలులోనూ పల్లె పండగ జరగ్గా.. ఎమ్మెల్యే రూ.55 లక్షల విలువ చేసే పనులను ప్రారంభించారు. అలాగే, కడియం మండలంలోని పొట్టిలంక గ్రామానికి చెందిన వాసా సూరిబాబు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు రూ.35,688.. వేమగిరి గ్రామానికి చెందిన వాసంశెట్టి శివరామకృష్ణకు రూ.30వేలు, ధవళేశ్వరం గ్రామానికి చెందిన నూలు భూలక్ష్మికి రూ.74,670 మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మంగళవారం తన నివాసంలో బాధితులకు పంపిణీ చేశారు.

వాసవీక్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం

కంబాలచెరువు(కాతేరు), న్యూస్‌టుడే: వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజానికి స్ఫూర్తిమంతమైన సేవలందుతున్నాయని ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్ శివరామసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కాతేరులోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం వాసవీక్లబ్ జిల్లా వీ215వీ ఆధ్వర్యంలో డిస్కాన్-2024 కార్యక్రమాన్ని క్లబ్ గవర్నర్ కేవీపీఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 దేశాల్లో 1,500కు పైగా క్లబ్‌లతో లక్ష మంది సభ్యులతో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం జాతీయ పతాకం, వాసవీ పతాకాలను ఆవిష్కరించారు. క్లబ్ జిల్లా నూతన గవర్నర్‌గా ఎన్నికైన యెండూరి రాఘవకుమారికి బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ రవిచంద్రన్, కాన్ఫరెన్సు ఛైర్మన్ బోడా సాయి సూర్యప్రకాష్, ప్రతినిధులు గ్రంధి సురేష్, కె.నాగప్రశాంత్, జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న శివరామసుబ్రహ్మణ్యం, వాసవీ క్లబ్ ప్రతినిధులు

అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంతో మేలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి 'సక్షం' కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఐసీడీఎస్ పీడీ విజయకుమారి అన్నారు. బొమ్మూరు ఐసీడీఎస్ కార్యాలయంలో 7 ప్రాజెక్టుల సీడీపీవోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ కేంద్రాల్లో మరుగుదొడ్ల ఏర్పాట్లు, నీరు సరఫరాకు చర్యలు చేపడుతున్నామన్నారు. కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో పోషణ వాటిక ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. చిన్నారులకు పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సక్షం ద్వారా కేటాయించిన పనులు పూర్తి చేయాలన్నారు.



సీడీపీవోలతో మాట్లాడుతున్న పీడీ విజయకుమారి

అల్పపీడనం.. అన్నదాత ఆందోళన

రాజానగరం, కోరుకొండ న్యూస్‌టుడే: తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తోంది. తుపానుగా మారి నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో రైతుల గుండెల్లో గుబులు నెలకొంది. ఇటీవల కాలంలో సంభవించిన తుపానులు ఖరీఫ్ పంటకు నష్టాలు కలిగించాయి. ముఖ్యంగా వరి పంటపై ఎండాకు తెగులు సోకి రైతులను ఇబ్బంది పెట్టింది. ప్రస్తుతం వరి కొన్ని చోట్ల గింజ దశలోను, ఇంకొన్ని చోట్ల కోతకు సిద్ధంగా ఉంది. రాజానగరం మండలంలోని నరేంద్రపురం, నందరాడ గ్రామాలోన్లూ బోర్లకింద సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కోత దశకు వచ్చాయి.



కోతకు సిద్ధంగా ఉన్న వరిపంట

గాలులు వీస్తే వరికి నష్టమే

తుపాను కారణంగా గాలులు వీస్తే వరి పంటకు తీవ్ర నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పొట్ట దశలో ఉన్న పంట దక్కదని భయపడుతున్నారు. ఎకరాకు సుమారు రూ.30 వేల వరకు ఖర్చు చేశామని రైతులు చెబుతున్నారు. రాజానగరం మండలంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 10,270 ఎకరాలలో వరిపంట సాగు చేయగా.. ఇప్పటి వరకు 240 ఎకరాలలో వరికోతలు పూర్తి అయ్యాయి. ఇంకా సుమారు 10 వేల ఎకరాలలో పంట కోయాల్సి ఉంది. ఇందులో స్వర్ణ, సంపద స్వర్ణ, ఎంటీయు 1318 రకాలు వచ్చేనెల మొదటి వారంలో కోతకు రానున్నాయి. నేల వాలితే ఇబ్బందులు తప్పవు. కోరుకొండ మండలంలో మొత్తం 13 వేల ఎకరాలలో వరిసాగు చేయగా కేవలం 30 ఎకరాలలో మాత్రమే కోతలు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు వరిపంట పరిస్థితి బాగానే ఉందని రైతులు చెబుతున్నారు. అయితే వర్షాలు కురిసి గాలులు అధికంగా వస్తే మాత్రం నష్టం తప్పదంటున్నారు.

న్యాయం చేయండి సారూ..!

✦ రోడ్డుపై గ్రామస్థుల ఆందోళన

గోకవరం, న్యూస్‌టుడే: అస్సాగో ఇథనల్ పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యంతో అనారోగ్యాల బారిన పడుతున్నామని గుమ్మళ్లదొడ్డి గ్రామస్థులు మంగళవారం రహదారిపై బైఠాయించారు. వీరి ఆందోళనతో గోకవరం నుంచి రాజమహేంద్రవరం వైపుగా రాకపోకలు సాగించే వాహనాలు నిలిచిపోయాయి. కోరుకొండ సీఐ సత్యకిషోర్, ఎస్సై పవన్‌కుమార్ ఇతర సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న వారిని పక్కకు తొలగించారు.



రోడ్డుపై బైఠాయించిన గుమ్మళ్లదొడ్డి గ్రామస్థులు

భరించలేని దుర్వాసన

అస్సాగో ఇథనల్ పరిశ్రమ నుంచి రోజూ భరించలేని దుర్వాసన వస్తుంది. దీంతో పాటు బూడిద వెదజల్లడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నాం. యాజమాన్యానికి ఇచ్చిన గడువు ముగిసిన సమస్య పరిష్కారం కాకపోవడంతో రోడ్డుపైకి ఎక్కి ఆందోళన చేపడుతున్నాం.

- చందాసి చినబాబు, గుమ్మళ్లదొడ్డి

గొంతు నొప్పితో ఇబ్బంది

గ్రామస్థులు వాంతులు, గొంతు నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారు. పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థ జలాలతో ఇబ్బందులు తప్పడం లేదు. తక్షణమే పరిశ్రమను మూసివేయాలి.

- పెంటిమేని చిన్ని, గుమ్మళ్లదొడ్డి

PUBLIC NOTICE

On instructions by my client M/s. Shriram Finance Ltd., Inniespeta Branch, Rajamahendravaram issue this notice to General Public. My client intends to sanction loan to IMMIDISETTI MANGATAYARU, W/o Venkata Ratnam, Rajanagaram Village and Mandal, EG.Dt., on the security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

Item No.1: RCC roof Daba house in an area of 104-5 Sq. yards out of Ac.23-18 cents in full in RS No.166/2A situated near Mutyalamma Temple Street at Rajanagaram Village, within Rajanagaram Gram Panchayati Board, within Rajanagaram Mandal, within Sub Registrar of Rajanagaram, E.G.Dist within the following boundaries:- EAST: Panchayati Road 18'-0"; SOUTH : Site of Pappula Gangadharam 58'-6"; WEST : Site of Korangi Suryanarayana 14'-0"; NORTH: Compound wall of Karanam Satyanarayana 59'-0"

Together with electrical service connection and with all easement rights. (As per Registered Sale Deed dated 11-03-2002 (Vide Doct No.722/02))

Item No.2: RCC roof Daba house in an area of 202 Sq. yards out of Ac.23-18 cents in full in RS No.166/2A situated near Mutyalamma Temple Street at Rajanagaram Village, within Rajanagaram Gram Panchayati Board, within Rajanagaram Mandal, within Sub Registrar of Rajanagaram, E.G.Dist within the following boundaries:- EAST: Panchayati Road 31'-6"; SOUTH: Site of Dangeti Durga Prasada Rao 56'-6"; WEST: Site of Dangeti Durga Prasada Rao 31'-0"; NORTH: Site of claimant 59'-6"

Together with electrical service connection and with all easement rights. (As per Registered Sale Deed dated 03-06-2002 (Vide Doct. No.2012/02))

Together of both items is 306-5 Sq. yards

PLN PRASAD, B.Com., B.L., Advocate
Rajahmundry. D.No: 11-3-10, Seshaiahmetta
Dt. 21-10-2024. RAJAMAHENDRAVARAM-4, Cell. 98495 87025

గ్రామంలో చెత్తను వేస్తే రూ.500 జరిమానా

కడియం: వేమగిరి గ్రామంలో ఓ ఫ్లెక్సీ అందరి దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది. ప్రత్యేకాధికారుల పాలనతో పారిశుద్ధ్య సమస్యలకు నిలయంగా మారిన ఈ గ్రామంలో ఇటీవల వచ్చిన గ్రామకార్యదర్శి వినూత్న పంథాకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ముఖ్య కూడళ్లలోనూ, రహదారి వెంబడి ఇష్టానుసారంగా వ్యర్థాలు, చెత్తను పడేసే వారికి జరిమానా తప్పదని హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ మేరకు రూ.500 జరిమానా విధిస్తామని ఫ్లెక్సీలో పేర్కొన్నారు.



వేమగిరిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంస

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచి పలువురు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది ఆదర్శంగా నిలిచారు. వీరికి మంగళవారం రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో వద్ద డీఎం ఎస్.కె.షబ్నం చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందించారు. గత నెలలో అత్యధిక కేఎంపీఎల్ తీసుకొచ్చి సంస్థకు ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు సి.హెచ్.ఎన్.రావు, జి.ఎ.రావు, బి.ఎల్.రావు, కె.శ్రీనివాస్, టికెట్ సర్వీసు ద్వారా అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్లు సి.హెచ్.వి.పి.బాబు, ఎస్.ఆర్.రాజేశ్వరి, కె.ఎం.రావు, ఎం.వీరలక్ష్మి, ఉత్తమ పనితీరు చూపిన గ్యారేజీ సిబ్బంది ఎస్.సూర్య, పి.ఎస్.నారాయణ ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) అజయ్‌బాబు, అసిస్టెంట్ ఇంజినీర్(మెకానికల్) నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

దేవీచౌక్: అత్యవసర మరమ్మతుల నిమిత్తం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. **సమయం:** ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు **ప్రాంతాలు:** రాజమహేంద్రవరం గ్రామీణంలోని రాయుడుపాకలు, కోలమూరు

'పొలం పిలుస్తోంది'లో అధికారుల సందడి

రంగంపేట: రంగంపేట, వడిశలేరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. దీనికి కీలక శాఖల అధికారులు హాజరవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఏఓ కె.శ్రీనివాసరావు, ఉద్యాన అధికారిణి దివ్యశ్రీ, పశువైద్యాధికారి జహంగీర్ హాజరై రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అమ్మవారికి రూ.లక్ష విరాళం

కోరుకొండ, న్యూస్‌టుడే: కాపవరం సెంటరులోని రాజరాజేశ్వరిదేవి ఆలయం వద్ద మంగళవారం అన్నసమారాధన జరిగింది. విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని రూ.లక్ష విరాళం అందజేశారు.

ఉన్నత పాఠశాల ఏర్పాటుకు వినతి

కోటపాడు (రంగంపేట): పి.కోటపాడు ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డీవైఈవో ఈ.ఎస్.వి.వి.ఎల్.నారాయణను కోరారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ విషయాన్ని పరిశీలించమని ఆదేశించడంతోనే తాను పాఠశాలకు వచ్చానని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టిలో పెడతానని ఆయన సమాధానమిచ్చారు.

వైర్‌లెస్ కమ్యూనికేషన్‌పై అవగాహన

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా మంగళవారం ధవళేశ్వరం సీఐ గణేష్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వైర్‌లెస్ కమ్యూనికేషన్ మీద అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో వైర్‌లెస్ ద్వారా సందేశం పంపే విధానాన్ని తెలియజేశారు.

హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు వినతి

దానవాయిపేట : నగరంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోరారు. ఆ మేరకు సబ్ కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేయాలని కోరుతూ సొసైటీ సభ్యులు మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో ఎం.సుజాతకు వినతి పత్రం అందజేశారు.

కార్మిక బీమా.. భవితకు ధీమా

న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం



భవన నిర్మాణ పనుల్లో పాల్గొనే కార్మికులు ఉదయాన్నే పనికి వెళ్లి సాయంత్రానికి ఇంటికి వెళ్లే దాకా ఎంతో ఆందోళన.. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయం.. ఇలాంటి పనుల్లో పాల్గొనే కార్మికులకు రక్షణగా నిలుస్తూ ఆ కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా ఇస్తోంది కార్మిక బీమా.. ఆ ఫలాలు అందించేందుకు కార్మిక శాఖ కార్యాలయాలు వారధిగా పనిచేస్తున్నాయి. ఆపత్కాలంలో కార్మిక బీమా కొండంత అండగా నిలుస్తుంది. గడువు తేదీ లేకుండా ఎప్పుడూ అందుబాటులో ఉండే ఈ బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కార్మిక శాఖ అధికారులు సూచిస్తున్నారు.

చేయించుకుంటే ఎన్నో ప్రయోజనాలు

ఎవరు అర్హులంటే

తాపీ మేస్త్రీలు, వడ్రంగి, పెయింటర్స్, రాడ్ బెండింగ్, సెంట్రింగ్, ప్లంబింగ్, మెకానిక్, ఎలక్ట్రీషియన్, బావులను తవ్వేవారు, పూడిక తీసేవారు, కాలువలపై మందు పిచికారీ చేసేవారు, కలప, చిప్స్ ప్యాకింగ్ పనివారు, కాంక్రీట్ మిక్సింగ్, మిక్సర్ డ్రైవర్, పంపు ఆపరేటర్, రోలర్ డ్రైవర్, కళాసీ, సారంగి, వాచ్‌మెన్, సొరంగం పనివారు, రాతి క్వారీ, మార్బుల్, రోడ్డు నిర్మాణ కార్మికులు, నూతులు తవ్వేవారు, సున్నం వేసే కార్మికులు, ఇటుకబట్టీలో పనిచేసేవారు, స్టోన్ క్రషింగ్ పని చేసేవారు.

నమోదు ఇలా..

కార్మికుడిగా నమోదు చేసుకునేందుకు కార్మికశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. దానికి సంబంధించి రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, రూ.110 రుసుము (రిజిస్ట్రేషన్ ఫీజు రూ.50, ఐదేళ్లకు ధ్రువీకరణ రుసుం రూ.60 మొత్తంగా రూ.110).. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా నకళ్లతో పాటు.. నామిని ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నకలు సమర్పించాల్సి ఉంది.

కార్యాలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

అనపర్తి, బిక్కవోలు, రాయవరం మండలాలకు సంబంధించి రాయవరంలోను, రంగంపేట మండలానికి సంబంధించి పెద్దాపురంలో కార్యాలయాలు ఉన్నాయి.. భవన నిర్మాణ కార్మికులు కార్యాలయాలకు వెళ్లి పేర్లు నమోదు చేయించుకోవాలి.

చేకూరే లబ్ధి ఇదీ..

● కార్మికశాఖలో నమోదై బీమా సొమ్ము చెల్లించిన కార్మికులు లబ్ధి విషయానికి వస్తే.. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5లక్షలు ఆర్థిక సాయం అందుతుంది.

● కార్మికులు సహజంగా మరణిస్తే రూ.60 వేలు, మృతుడి దహన సంస్కార ఖర్చుల నిమిత్తం రూ.20వేలు, కార్మికుని పిల్లల వివాహం సందర్భంగా రూ.20వేలు, వివాహ కానుక, ప్రసూతి వైద్య సహాయం రూ.20వేలు, ప్రమాదంలో అంగవైకల్యం సంభవిస్తే శాతాన్ని బట్టి రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు సహాయం ఉంటుంది.

సద్వినియోగం చేసుకోవాలి

భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వం దృష్టిలో ఉండేందుకు తప్పనిసరిగా రూ.110 రుసుము చెల్లించి కార్మికుడిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అలాగే ఐదేళ్లు పూర్తయిన కార్మికులు రెన్యువల్ చేయించుకోవాలి.

- గోదావరి కేశవరావు, కార్మిక శాఖ అధికారి, రాయవరం

బ్యాంక్ ఆఫ్ బరోడా बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ROSARB, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా. ఫోన్ నెం. : 0883-2490509

ఈ వేలం ద్వారా వాహనము అమ్మకం https://www.bankeauctions.com

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత బకాయి చెల్లింపు నందు విఫలమగుటచే బ్యాంక్ వారు ఋణగ్రహీత మరియు హామీదారులచే అమలుచేయబడిన తనఖా ఒప్పందము క్రింద సంక్రమించిన అధికాములను వినియోగించుకుంటూ వారి వద్ద తనఖా ఉంచిన దిగువ తెలిపిన వాహనమును తిరిగి స్వాధీనత/జప్తు చేసికొని "ఎక్కడ ఎలా ఉందో అలాగే & ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన వేలం ద్వారా విక్రయం జరుపుచున్నారు. మరియు వేలం నోటీసు నందు సవిరముగా చెప్పిన నియమములు & నిబంధనలుకు లోబడి మాత్రమే అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత / హామీదారు పేరు & చిరునామా & లోన్ ఖాతా నెం.	బకాయి మొత్తం	హైపొథికేటెడ్ చరాస్తులు/ మెషినరీ తయారీ -మోడల్ మొ॥గు యొక్క నిల్వలు వివరములు	రిజర్వు ధర	ధరావత్తు
శ్రీ అనంతవరపు గాంధీ, డి.నెం.8-172, ఇండస్ట్రీయల్ కాలనీ, మల్లయ్యపేట, కాతేరు - 533105, శ్రీమతి అనంతవరపు పుష్ప (హామీదారు), భర్త : శ్రీ అనంతవరపు గాంధీ డి.నెం.8-172, ఇండస్ట్రీయల్ కాలనీ, మల్లయ్యపేట, కాతేరు - 533105. ఖాతా నెం.: 75600600006255	తేది.27.02.2024 నాటికి రూ.38,25,458/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	AP 39 UK 1718 58325 kms Year of Mfg. 2022 TIPPER DIESEL, WHITE COLOUR TATA SIGNA 2825 TK EBSVI, HD 16 BOX	రూ. 29,00,000/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 2,90,000/- (అక్షరాల రెండు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)
శ్రీ అనంతవరపు గాంధీ, డి.నెం.8-172, ఇండస్ట్రీయల్ కాలనీ, మల్లయ్యపేట, కాతేరు - 533105, శ్రీమతి అనంతవరపు పుష్ప (హామీదారు), భర్త : శ్రీ అనంతవరపు గాంధీ డి.నెం.8-172, ఇండస్ట్రీయల్ కాలనీ, మల్లయ్యపేట, కాతేరు - 533105. ఖాతా నెం.: 75600600006401	తేది.27.02.2024 నాటికి రూ.39,42,460/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల నలభై రెండు వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రమే)	AP 39 UK 5858 54043 kms Year of Mfg. 2022 TIPPER DIESEL, WHITE COLOUR TATA SIGNA 2825 TK EBSVI, HD 16 BOX	రూ. 29,00,000/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 2,90,000/- (అక్షరాల రెండు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)

వేలం జరుగు ప్రదేశం : బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB, రాజమండ్రి బ్రాంచ్ నందు
వేలం తేది : 08.11.2024, సమయం: ఉ.11.00 గం॥ల నుండి మ.12.00 గం.ల వరకు.
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-., ఆసక్తి గల కొనుగోలుదారులు / బిడ్డర్లు ఈ తనఖా ఉంచిన చరాస్తులను తేది.04.11.2024 న (ఈ తేదీ లోపు) ఉదయం గం.10.00 ల నుండి సాయంత్రం గం.5-00 ల వరకు తనిఖీ చేసుకొనవచ్చును.
ధరావత్తు డ్రాఫ్ట్ : "బ్యాంక్ ఆఫ్ బరోడా" ROSARB, రాజమండ్రి బ్రాంచ్, ఖాతా నెం75600400000335, IFSC CODE : BARB0VJRAJM, ద్వారా జమచేయవచ్చును. పూర్తి వివరముల వేలం నోటీసు & టెండరు దరఖాస్తు బ్యాంక్ వారి యొక్క వెబ్‌సైట్ www.bankofbaroda.co.in నందు అప్‌లోడ్ చేయబడినది. మరియు బ్రాంచ్ నందు కూడా లభించును. కావున దయచేసి గమనించగలరు. ఇతర ఏమైనా సమాచారాము కొరకు బ్రాంచ్ సెల్ : 83742 26254 నందు సంప్రదించగలరు. ఇ-వేలం కొరకు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి ధరణి కృష్ణ, మొబైల్ నెం.99481 82222. గమనిక : గోడౌన్ అద్దెను విజయవంతమైన బిడ్డరు చెల్లించవలెను.

తేది: 22.10.2024, ప్రదేశం : రాజమండ్రి సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం



ప్రశంసా పత్రాలు అందుకున్న ఉద్యోగులతో డీఎం కుమార్

ఆదర్శ ఉద్యోగులకు అభినందన

చాగల్లు: సంస్థ అభివృద్ధికి కృషి చేసే ప్రతి కార్మికుడికి తగిన గుర్తింపు లభిస్తుందని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వైవీవీఎస్ కుమార్ అన్నారు. స్థానిక గ్యారేజ్‌లో ఆదర్శ ఉద్యోగులకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఆయిల్ ఆదా, సంస్థ ఆదాయం తదితర విభాగాల్లో కృషి చేసిన 17 మందికి ఆయన ప్రశంసా పత్రంతోపాటు నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాధిక తెలిపారు. తాళ్లపూడిలోని పలు ధాన్యం మిల్లులను ఆమె మంగళవారం పరిశీలించి యజమానులకు సూచనలు చేశారు. నల్లజర్ల, కొవ్వూరులో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ట్రాక్ షీట్లను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రైసు మిల్లును తనిఖీ చేస్తున్న డీఎం రాధిక



వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు

విరిసిన ప్రతిభ



విజేతలతో ఉపాధ్యాయులు

చాగల్లు: ప్రతి విద్యార్థి చదువుతోపాటు సామాజికాంశాలపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో కొవ్వూరులోని శ్రీమద్విలే సోమరాజు సంస్కృత ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ఇంటర్నెట్ వినియోగంపై లాభాలు, నష్టాలు' 'విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎం.హేమంత్, సీహెచ్.సంతోషి, కె.శ్రీగాయిత్రిలకు ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయుడు కె.టి.శ్రీనివాస్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిగుబడి దిగజారి.. దొండ రైతుల దిగాలు

న్యూస్‌టుడే, పెరవలి


అధిక వర్షాలు దొండ సాగుచేసిన రైతులను దెబ్బతీశాయి. దిగుబడి దిగజారడంతో తీవ్రంగా నష్టపోయారు. పెరవలి, నిడదవోలు, ఉండ్రాజవరం మండలాల పరిధిలో సుమారు 900 ఎకరాల్లో దొండ సాగు చేస్తున్నారు. పెరవలి మండలంలోని ఖండవల్లి, నల్లాకులవారిపాలెం, ముక్కామల, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, పిట్టల వేమవరం, కాకరపర్రు, తీపర్రు గ్రామాల్లో ఎకరా, అర ఎకరా భూమిని కౌలుకు తీసుకుని దొండపాదులు పెడతారు. ఇటీవల కురిసిన వర్షాలకు పూత, పిందె రాలిపోవడంతో దిబడి పడిపోయింది.

ధర బాగున్నా..

దొండ సాగుకు సంబంధించి ఎకరం విస్తీర్ణంలో పందిరి వేయడానికి పెట్టుబడి రూ.80 వేల వరకు అవుతోంది. దీంతో పాటు పాదులు ఎదిగాక దొండకాయలు దిగుబడి మొదలు పిచికారీ చేస్తుంటారు. పెట్టుబడి వ్యయం అధికం. గతంలో పది కేజీల బస్తా రూ. 60 నుంచి రూ. 80 ఉండేది. ప్రస్తుతం రూ. 170 పలుకుతున్నా దిగుడి లేకపోవడంతో ప్రయోజనం లేకుండాపోయింది. ఖండవల్లిలోని టోకు కూరగాయల మార్కెట్ నుంచి హైదరాబాద్, విజయవాడ, ఏలూరు, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం వంటి ప్రాంతాలకు రోజు 10 టన్నుల వరకు దొండకాయలు ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం టన్ను కూడా ఎగుమతి కావడం లేదని ఉమ్మడి నాగయ్య అనే వ్యాపారి తెలిపారు.

గతంలో ఎకరాలకు 15 బస్తాలు..

అధిక వర్షాలు దొండ సాగును దెబ్బతీశాయి. గతంలో ఎకరానికి 15 బస్తాలు (బస్తా 60 కేజీలు) దిగుబడి వచ్చేది. ప్రస్తుతం ఒక బస్తా పడిపోయింది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. వర్షాలు ఎప్పుడు తగ్గుముఖం పడతాయా అని ఎదురు చూస్తుంటే.. తుపానులు మీద తుపానులు వచ్చి తమ వెన్ను విరుస్తున్నాయని వారు వాపోతున్నారు.



ఖండవల్లిలో దెబ్బతిన్న దొండ పాదులు

నెల రోజులుగా కాయలు కోయలేదు..



నేను అర ఎకరం విస్తీర్ణంలో దొండపాదులు పెట్టా. వర్షాలకు పూత, పిందె రాలిపోయింది. అరకొరగా మిగిలినవి కోతకు ఎదగలేదు. దీంతో నెల రోజులుగా కాయలు కోయలేదు.

\- బైరిశెట్టి ఏడుకొండలు, ఖండవల్లి

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

గోపాలపురం: అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విద్యాపతి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 2021 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు వచ్చే 6వ తేదీలోపు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని మండల పరిషత్తు, రెవెన్యూ, విద్యా వనరుల కేంద్రంలో ఎక్కడైనా అందించవచ్చన్నారు. దరఖాస్తుతో పాటు డిగ్రీ ప్రొవిజినల్ నకలు, స్థానిక నివాస ధ్రువపత్రం, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అందించాలని సూచించారు.

గ్రామసభలు వినియోగించుకోవాలి

పెరవలి: మండలంలోని కాపవరంలో సర్పంచి బంటుమిల్లి రత్నాజీరావు అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు అచ్చుత కుమారి పాల్గొని రైతులు గ్రామసభలను వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే సమస్యలు పరిష్కరించాలి..

దేవరపల్లి: మండలంలోని దుద్దుకూరులో తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. తెదేపా, జనసేన నాయకులు కంటిపూడి సుబ్బారావు, సంబా శ్రీను తదితరులు రీసర్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సభలో రీసర్వేకు సంబంధించి 11, రెవెన్యూ సమస్యలపై 4 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కృష్ణకుమార్, ఆర్ఐ వెంకటేష్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం

తాళ్లపూడి: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మలకపల్లిలో మంగళవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిడదవోలుకు చెందిన రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్రవైద్యులు వివిధ గ్రామాల నుంచి శిబిరానికి వచ్చిన 110 మందికి నేత్రాలను పరీక్షించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించారు. 30 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. అధ్యక్షుడు వీరభద్రరావు, జోన్ ఛైర్మన్ డి.సూర్యప్రకాశరావు, సభ్యులు రామ్మూర్తి, ప్రకాశం, బ్రహ్మానందం, సోమశేఖర్, శ్రీనివాసు పాల్గొన్నారు.

శంకరన్‌కు నివాళి

తాళ్లపూడి: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మాజీ ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ వీరన్న మాట్లాడుతూ బొగ్గుగనులు జాతీయం చేయడం, వెట్టిచాకిరీ నిర్మూలించడం, దేశవ్యాప్తంగా ఐటీడీఏల ఏర్పాటులో శంకరన్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గణేష్, స్వర్ణలత, విజయ దుర్గ, తేజ, కుమారి, గిరిబాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా



సమస్య: కొవ్వూరు టోల్‌గేట్ నుంచి ఇసుక ర్యాంపు వరకు లారీలు బారులు తీరుతుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉదయం సమయంలో ఈ లారీలు బారులు మరీ ఎక్కువగా ఉండడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఉద్యోగాలకు వెళ్లేందుకు ఆలస్యం అవుతుంది. – డి.ప్రకాష్, వాహనదారుడు, కొవ్వూరు

సమాధానం: ప్రతి ర్యాంపులో పోలీసు సిబ్బందిని నియమించాం. ట్రాఫిక్ తదితర ఇబ్బందులు ఎదురవకుండా చర్యలు చేపట్టాం. – పి.విశ్వం, పట్టణ సీఐ

\- న్యూస్‌టుడే, చాగల్లు

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497 నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

గుడి, బడి శుభ్రం

స్పందనకు వందనం



మండలంలోని అన్నదేవరపేట శివాలయం, ప్రాథమిక పాఠశాల వద్ద డ్రెయిన్‌ను పంచాయతీ సిబ్బంది శుభ్రం చేశారు. ఈనెల 16న 'ఈనాడు' 'మేమున్నాం..మీకుతోడుగా'లో ప్రచురితమైన సమస్యపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు స్పందించారు. డ్రెయిన్‌లో ఉన్న వ్యర్థాలను తొలగించి మురుగు నీరు పారే విధంగా చర్యలు చేపట్టారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, తాళ్లపూడి

నచ్చిన మిల్లుకు ధాన్యాన్ని తరలించొచ్చు

నల్లజర్ల, న్యూస్‌టుడే: రైతులు తమకు నచ్చిన మిల్లులకు ధాన్యాన్ని తరలించవచ్చని జేసీ చినరాముడు తెలిపారు. మండలంలోని ప్రకాశరావుపాలెం రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. హమాలీలకు క్వింటాకు రూ.17.15తో పాటు గోనె సంచులు, కూలీల ఛార్జీలు, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ధాన్యం 17 తేమ శాతం కలిగి ఉండాలన్నారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు తమ ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలన్నారు. తొలుత అప్పసాని నాగమణికి చెందిన 16.4 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి దేవరపల్లి మిల్లుకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, తహసీల్దార్ శాంతిప్రియ, ఎంపీడీవో సింహాద్రిరావు, సర్పంచి విక్టర్‌బాబు, ఉప సర్పంచి యద్దనపూడి బ్రహ్మరాజు, మండల వ్యవసాయాధికారి కమల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ చినరాముడు

నిత్యం ప్రమాదాలు.. నిర్లక్ష్యం వీడని అధికారులు



దేవరపల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలోని ప్రధాన రహదారి కుంగిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుండుగొలను నుంచి కొవ్వూరు వెళ్లే పాత జాతీయ రహదారిపై నిత్యం వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిలో అధిక లోడున్న క్వారీ లారీలు కూడా ఉండడంతో రోడ్డు మధ్యలో బీటలు వారి, గుంతలు పడ్డాయి. రాత్రి వేళల్లో చిన్న వాహనాలు ఆ బీటలు, గుంతల్లోపడి అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. జాతీయ రహదారి పీడీ సురేంద్రనాథ్, ర..భ శాఖ ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా తమకు సంబంధం లేదంటే తమకు సంబంధం లేదని సమాధానం ఇచ్చారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

కూటమి ప్రభుత్వంతో సంక్షేమ పాలన

నల్లజర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన అందిస్తోందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. మండలంలోని నల్లజర్ల, జగన్నాథపురం, మారెళ్లమూడి, సింగరాజుపాలెం, ఆవపాడు, ప్రకాశరావుపాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన మంగళవారం శ్రీకారం చుట్టారు. జగన్నాథపురంలో వర్షాల సమయంలో నీరంతా గ్రామంలోని పల్లపు ప్రాంతాల్లోకి చేరడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తొలుత తూర్పు చోడవరంలో గ్రామ దేవత ముత్యాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అనంతపల్లిలో కమ్యూనిటీ హాలు భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ అసమర్థ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు మరోసారి అధికారం చేపట్టడం వల్ల ఏపీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, జనసేన జిల్లా కార్యదర్శి అచ్యుత సత్యనారాయణ, అచ్యుత మధుసూదనరావు, జోగినీడి వెంకట్రావు, అచ్చుత వెంకటేశ్వరావు తదదితరులు పాల్గొన్నారు.



ఆవపాడులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

వైభవంగా శత చండీయాగం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: తాళ్లపూడి నవదుర్గాదేవి ఆలయంలో మహాకుంభాభిషేకం మహోత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం వేదపండితుల ఆధ్వర్యంలో శత చండీయాగం వైభవంగా జరిగింది. ప్రముఖవాస్తు సిద్ధాంతి సిద్దేశ్వరశ్రీకార్తికేయశివచార్య ఆధ్వర్యంలో వేదపండితులు దశమహాదేవి, కాలభైరవ, మూలమంత్ర తదితర హోమాలతోపాటు శ్రీచక్రార్చన, చండీపారాయణం తదితర పూజలు నిర్వహించారు. ఈ క్రతువులో ఉదయం నుంచి సాయంత్రం వరకు 108 మంది దంపతులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు యాగాలను తిలకించారు.



యాగంలో వేద పండితులు, భక్తులు

సుబ్రహ్మణ్యేశ్వరునికి విశేష పూజలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఆశ్వయుజ మాసం షష్ఠిని పురస్కరించుకుని ఉండ్రాజవరంలోని వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు.



యువత ఓర్పు.. సహనాన్ని అలవర్చుకోవాలి

తాళ్లపూడి, న్యూస్‌టుడే: యువత ఓర్పు, సహనాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ ప్రవచనకర్త గరికిపాటి నరసింహారావు సూచించారు. తాళ్లపూడి నవదుర్గాదేవి ఆలయంలో మహాకుంభాభిషేకం మహోత్సవాల్లో భాగంగా ఆయన మంగళవారం రాత్రి ప్రవచనం చేశారు. అమ్మవారి గొప్పతనాన్ని, గోదావరి నది పుట్టుకను వివరించారు. పాడి పంటల ఆవశ్యకతను తెలియజేశారు. బిడ్డలను దూరంగా పంపే కంటే దగ్గర ఉంచుకుని చదివించుకోవాలని, అప్పుడే జీవితం బాగుంటుందన్నారు. తొలుత ఆయన నవదుర్గాదేవిని దర్శించుకున్నారు.



ప్రవచిస్తున్న గరికిపాటి నరసింహారావు

ఇంటి తాళం పగులగొట్టి చోరీ

చాగల్లు, న్యూస్‌టుడే: ఇంటి తాళం పగులగొట్టి రూ.50 వేల నగదు, రెండు బంగారు ఉంగరాలతోపాటు లాప్‌టాప్ అపహరించారు. కొవ్వూరు పట్టణంలో ఈ సంఘటన జరిగింది. సీఐ పి.విశ్వం తెలిపిన వివరాల ప్రకారం కొవ్వూరు బ్రిడ్జిపేటలో నివాసం ఉంటున్న కె.వి.సుబ్రహ్మణ్యం ఈనెల 20న గుడివాడలోని బంధువుల ఇంటికి వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున తిరిగి ఇంటికి వచ్చారు. ఇంటి తాళాలు పగులకొట్టి, బీరువా తెరిచి, అందులోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించిన పట్టణ పోలీసులను ఆశ్రయించారు. క్లూస్ టీం రంగంలోకి దిగి, పలు ఆధారాలు సేకరించారని, సుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



దుండగులు చెల్లాచెదురుగా పడేసిన బీరువాలోని వస్తువులు

మద్యం సీసాలు స్వాధీనం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండలంలోని పాలంగిలో గొలుసు దుకాణంలో పోలీసులు 38 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మంగళవారం తెలిపారు.

కుమ్మరి వృత్తిదారులకేదీ ఆదరణ

ఉండ్రాజవరం: కళాత్మకమైన మట్టి కుండలు తయారీకి ఉభయ గోదావరి జిల్లాలు ప్రసిద్ధి చెందాయి. పందలపర్రు, వెలగదుర్రు, తాడిపర్రు, నిడదవోలు, పెరవలి, కోమర్రు, ఉసులుమర్రు, కోరుకొండ, మోర్త తదితర ప్రాంతాల్లో కుండల తయారీ దారులు అధికంగా ఉన్నారు. కాలం, అభిరుచులు మారుతున్నా ఇప్పటికీ వారు అదే వృత్తిని కొనసాగిస్తున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం కుండల తయారీకి పంపిణీ చేసిన సారె తదితర యంత్రాలు ప్రస్తుతం పాడైపోయాయి. వైకాపా ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక భరోసా ఇవ్వలేదు. పలుమార్లు చేయూత కోసం వినతులు సమర్పించినా పట్టించుకోలేదు. మొండి వైఖరి వ్యవహరించి ఈ వృత్తిదారులను పక్కన పెట్టింది. ఈ వృత్తి అంతరించిపోకుండా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



పందలపర్రులో పాడైన కుండలు తయారు చేసే సారె యంత్రం

యువత చొరవతో శ్మశాన వాటికలో వసతులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: యువత నడుం బిగించడంతో ఏళ్ల తరబడి వేధిస్తున్న సమస్య పరిష్కారమైంది. దేవరపల్లి మండలం దుద్దుకూరులో దళితుల శ్మశాన వాటికలో వసతుల్లేక అంత్యక్రియల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఇక్కడి పరిస్థితులు మారలేదు. ఇబ్బందులు తొలగలేదు. ఈ నేపథ్యంలో ఎస్సీ నూతన కమిటీ నేతృత్వంలో రూ. 2 లక్షలు సేకరించి శ్మశానవాటిక అభివృద్ధికి చర్యలు చేపట్టారు. తుప్పలు తొలగించి జేసీబీతో గ్రావెల్ పోసి చదును చేశారు. ఇతర వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నారు. కమిటీని గ్రామ పెద్దలు అభినందించారు. పైడిమళ్ల మహేష్, నూతలపాటి మహేష్‌బాబు, బొంతు రామారావు, పోలుమాటి విష్ణు, గుమ్మడి అచ్చిబాబు, పోలుమాటి కృష్ణయ్య, ప్రత్తిపాటి చిన్న వెంకట్రావు, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.



శ్మశానవాటిక ఆవరణ చదును చేసే పనులు

న్యూటన్‌పాండుకు జాతీయ ఉత్తమ సిటిజన్ అవార్డు

నిడదవోలు, న్యూస్‌టుడే: విద్యా రంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా తాడిమళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు డాక్టర్ విప్పర్తి ఐజాక్ న్యూటన్‌పాండుకు అఖిల భారత సాంస్కృతిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ కల్చరల్ సొసైటీ సంయుక్తంగా విజయవాడలో జాతీయ ఉత్తమ సిటిజన్ అవార్డు అందించాయి. సంస్థ ఛైర్మన్ డాక్టర్ విజయకుమార్, రాజంపేట స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పి.శంకర్, కన్నడ నటి పంకజ, విజయవాడ ఒకటో వార్డు కార్పొరేటర్ వి.సునీత, నాట్య కళాకారిణి వాణి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ప్రధానోపాధ్యాయుడు వి.సూర్యనారాయణశాస్త్రి, ఉపాధ్యాయులు విప్పర్తి స్వర్ణకుమారి, శింగులూరి రోజా, ప్రియదర్శిని, దివ్యజ్యోతి, గీత, దైవకృప, అరుణకుమారి, గంగాభవాని తదితరులు అభినందించారు.



పురస్కారం అందుకుంటూ...

నిర్వహణకు దూరం.. నిరుపయోగం



జాతీయ రహదారిపై రాకపోకలు సాగించే వాహన చోదకులు, ప్రయాణికుల సౌకర్యార్థం పలు ప్రాంతాల్లో విశ్రాంతి గదులతోపాటు మరుగుదొడ్లు నిర్మించారు. ఇందులో భాగంగా కొవ్వూరు, మండల పరిధిలో 8 చోట్ల వీటిని నిర్మించారు. నిర్వహణ లేకపోవడంతో దాదాపు అన్ని చోట్లా తలుపులు దెబ్బతిన్నాయి. కుక్కలకు నిలయాలుగా, అసాంఘిక కార్యక్రమాల నెలవుగా మారాయని ప్రయాణికులు, వాహనచోదకులు విమర్శిస్తున్నారు. అధికారుల తీరుపై ధ్వజమెత్తుతున్నారు. - న్యూస్‌టుడే, చాగల్లు

భూగర్భ డ్రైన్‌పై సిమెంట్ పలకల ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో మండల పరిషత్తు కార్యాలయానికి వెళ్లే మార్గంలో భూగర్భ డ్రయిన్‌పై సిమెంట్ పలకలు ఏర్పాటు చేశారు. గతంలో వేసిన పలకలు విరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. దీనిపై ఆగస్టు 6న 'ఈనాడు'లో 'ప్రమాదాలను తాటాకు ఆపగలదా' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు దీనిపై పలకలు ఏర్పాటు చేశారు.



'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

గోపాలపురం: మండలంలోని జగన్నాథపురం, కరిచర్లగూడెంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్థక, మత్స్యశాఖ, సేంద్రియ వ్యవసాయ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పశుసంవర్థక శాఖ ద్వారా మంజూరైన గోకుల షెడ్ల నిర్మాణం, వంటి అవసరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏటా రైతులు ఒకే పంట మీద ఆధారపడకుండా పంట మార్పిడి చేయాలని సూచించారు. ఏవో బి.రాజారావు, మండల పశుసంవర్థక శాఖాధికారి దరీన్, సర్పంచి పఠాన్ అన్వర్ బాషా, ఎంపీటీసీ సభ్యురాలు కనకదుర్గ, రైతులు పాల్గొన్నారు.

సిబ్బందిని పంచాయతీకి అనుసంధానం చేయాలి

చాగల్లు, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బందిని గ్రామ పంచాయతీకి అనుసంధానం చేయాలని సర్పంచుల ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు పి.లక్ష్మణరావు ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ పి.ప్రశాంతిని కలిసి వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో తీవ్ర గందరగోళం ఏర్పడి, గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాన్ని అందించినా స్పందించలేదన్నారు. సచివాలయాలను పంచాయతీలకు అనుసంధానం చేస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎక్సైజ్ అధికారుల అండతో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. దుకాణదారులు లాభార్జనే ధ్యేయంగా రాత్రి పూట ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అమ్మకాలు సాగించడంతోపాటు గ్రామాల్లో గొలుసు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.

బ్రాయిలర్ కోళ్ల ధర.. బాగు

న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

బ్రాయిలర్ కోళ్ల ధర ఆశాజనకంగా ఉంది. దసరా ఉత్సవాల సమయంలో వినియోగం తగ్గడంతో ధర కూడా తగ్గిపోయింది. వారం రోజుల కిందటి కిలో రైతు ధర రూ. 90 ఉండగా.. ప్రస్తుతం రూ. 120కి చేరింది. వాతావరణం చల్లబడడంతో బ్రాయిలర్ కోళ్ల పెంపకం బాగా పెరిగింది. ప్రస్తుతం షెడ్లలో కోళ్లు నిండుగా ఉన్నాయి. ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు, కొవ్వూరు ప్రాంతాల్లో బ్రాయిలర్ కోళ్ల పెంపకం ద్వారా పలువురు రైతులు ఉపాధి పొందుతున్నారు. నిరుద్యోగ యువత సైతం బ్రాయిలర్ కోళ్ల పెంపకం ద్వారా జీవనం సాగిస్తున్నారు. ఈ పరిధిలో సుమారు 35 గ్రామాల్లో బ్రాయిలర్ షెడ్లు అందుబాటులో ఉన్నాయి. కోళ్ల పెంపకం ద్వారా రైతులతోపాటు వ్యాపారులు, కూలీలు ఉపాధి పొందుతున్నారు.



వెలగదుర్రులో బ్రాయిలర్ కోళ్ల పెంపకం

కూరగాయల ధరలు పెరగడంతో..

ప్రస్తుతం కూరగాయల ధరలు పెరిగాయి. దీంతో మాంసాహారులు వారంలో నాలుగు రోజుల పాటు చికెన్ కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. నిడదవోలు, కొవ్వూరు, నిడదవోలు తదితర పట్టణాల్లో రెస్టారెంట్లలో చికెన్ వినియోగం పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.

పెరిగిన పెంపకం..

ప్రస్తుతం బ్రాయిలర్ పిల్ల రూ. 22 ఉంది. మేత టన్ను ధర రూ. 49 వేలు. బ్రాయిలర్ కోడి 50 రోజులకు తయారవుతుంది. ఈ వ్యవధిలో 4 కిలోల మేత తింటుంది. తద్వారా 2 కిలోల దిగుబడి(బరువు) వస్తుంది. పలువురు కంపెనీల ద్వారా పెంచిన కోళ్లను దిగుమతి చేస్తున్నారు. షెడ్ల అద్దె రూ. వెయ్యి నుంచి రూ 1500లకు చేరింది. దాణాకు వినియోగించే మొక్కజొన్న, తవుడు, చేప ధరలు కూడా క్రమంగా పెరగటంతో కోళ్ల పెంపకానికి పెట్టుబడి పెరిగింది. సాధారణంగా 50 రోజుల వ్యవధిలో కోడి పెంపకానికి రూ.93 పెట్టుబడి అవుతుంది. తాడిపర్రు, వెలగదుర్రు, ఉండ్రాజవరం, సత్యవాడ, పెరవలి, నిడదవోలు పరిధిలో బ్రాయిలర్ పెంపకం ఇటీవల పెరిగింది.

ఆశాజనకం..



బ్రాయిలర్ కోళ్ల ధర ప్రస్తుతం ఆశాజనకంగా ఉంది. గతంలో ఉత్పత్తి తగ్గటంతో పాటు ధర కూడా తగ్గింది. దీంతో ప్రయోజనం లేకపోయింది. ప్రస్తుతం తయారైన కోళ్లు ఉన్న రైతులు ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నారు.. మేత ధర పెరగటంతో గతంలో కంటే ఎక్కువ పెట్టుబడి అవసరమవుతోంది.

\- ఎం.శేఖర్, బ్రాయిలర్ రైతు, ఉండ్రాజవరం

లాభం తగ్గింది..



ప్రస్తుతం పెరిగిన ధరను బట్టి చిల్లరగా కిలో రూ.250లకు విక్రయిస్తున్నాం. ధర పెరగటంతో కొంత శాతం మాత్రమే లాభం వస్తోంది. బ్రాయిలర్ చికెన్ వినియోగం అనుకూలంగా ఉంది. చిల్లరగా చికెన్ అమ్మడం వల్ల కూలి సొమ్ము వస్తోంది.

\- షేక్ మస్తాన్, దుకాణాదారుడు, మోర్త

(c) eenadu